



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శుక్రవారం 24 అక్టోబర్ 2025 పేజీలు 10


## డీసీసీ పీఠం కోసం

# హోరాహోరి..!

- అధ్యక్ష పదవికీ కోసం నేతల పరుగులు
- అధికార పార్టీలో తుది నిర్ణయంపై ఉత్కంఠ
- ఏ సామాజిక వర్గానికి దక్కుతుందోనని జోరుగా చర్చ
- జిల్లా ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎస్సీకి దక్కని డీసీసీ పీఠం
- తెరపైకి 'రెడ్డి' సామాజిక వర్గానికి చెందిన నేత పేరు
- ఆశావహుడు రాజిరెడ్డి పేరు జోరుగా ప్రచారం..
- రాజిరెడ్డికి డీసీసీ పీఠం ఇవ్వొద్దంటూ ఏఐసీసీకి సమర్పించిన లేఖ



రంగారెడ్డి, మేజర్ న్యూస్ (ఆక్టోబర్ 23) :
కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవి ఎవరికి దక్కుతుందనే చర్చ జోరుగా సాగుతోంది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటాపోటీ నెలకొంది. డీసీసీ అధ్యక్షుడి రేసులో పలువురు ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ వాయిదా పడటంతో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా వివిధ స్థాయిల్లో నూతన కమిటీ నియామక ప్రక్రియ చేపట్టింది. డీసీసీ అధ్యక్ష పదవికి ఆశావహుల నుంచి దరఖాస్తులున స్వీకరించింది. డీసీసీ అధ్యక్షుడుడి నియామకానికి ఏఐసీసీ పరిశీలకులుగా ఐదుగురు జిల్లాకు వచ్చారు. డీసీసీ అధ్యక్ష పదవి కోసం ఇప్పటికే 20-25 మంది దరఖాస్తు చేసుకున్నారు. అత్యధికంగా మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, ఎల్బీనగర్ అసెంబ్లీ స్థానాలకు చెందిన నేతలున్నారు. షాద్‌నగర్ ప్రాంతం నుంచి అత్యల్పంగా దరఖాస్తులు వచ్చినట్లు సమచారం. ఏఐసీసీ పరిశీలకులు జిల్లాలో పలు ప్రాంతాల్లో పర్యటించి నాయకులు, కార్యకర్తలతో సమావేశాలను నిర్వహించారు. పలు నియోజకవర్గాల్లో సాధారణ జనం అభిప్రాయాలను సైతం సేకరించారు. డీసీసీ అధ్యక్ష పదవికి అర్హులైన వారి జాబితాను టీపీసీసీ, ఏఐసీసీకి అందజేయనున్నట్లు తెలిసింది. తీవ్ర ఉత్కంఠ..! గతంలో ఎన్నడూ లేని విధంగా డీసీసీ పీఠం కోసం తీవ్ర పోటీ నెలకొంది. మిగతా 2లో

### కీచక ఉపాధ్యాయుడు.. విద్యార్థిని పట్ల

# అసభ్య ప్రవర్తన...

- దేహశుద్ధి చేసిన కుటుంబీకులు - సమాజంలో ఎలా నడుచుకోవాలో చెప్పి సక్రమ పద్ధతిలో నడిపించాల్సిన ఉపాధ్యాయుడే.. దారుణంగా ప్రవర్తించారు



తాండూర్ రూరల్, మేజర్ న్యూస్( అక్టోబర్ 23): సమాజంలో ఎలా నడుచుకోవాలో చెప్పి సక్రమ పద్ధతిలో నడిపించాల్సిన ఉపాధ్యాయుడే దారుణంగా ప్రవర్తించారు. ఈ ఘటన వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ కరణ్ కోట్ లో చోటుచేసుకుంది.ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ... మిగతా 3లో

## శంషాబాద్ ఎయిర్ పోర్టులో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఘన స్వాగతం...

- ఎయిర్ పోర్టుకు భారీగా చేరుకుని స్వాగతం పలికిన వికారాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు, నాయకులు

3 లో




స్పీకర్ కు స్వాగతం పలుకుతున్న కోట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింగ్ నాయక్....

## భయాన్ని వదిలి మాట్లాడే ధైర్యం పెంపొందించుకోండి

కలెక్టర్ మను చౌదరి



విద్యార్థులతో కలెక్టర్ మాట్లాతున్న దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/కీసర,మేజర్ న్యూస్ (అక్టోబర్,23): విద్యార్థులు భయం, బిడియాన్ని వదిలి నలుగురిలో ధైర్యంగా తమ ఆలోచనలను స్పష్టంగా వ్యక్తపరచుకోవాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి సూచించారు. జిల్లాలోని కీసర మండలంలోని బోగారం గ్రామంలో ఉన్న మల్కాజిగిరి,ఘట్కేసర్ మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ రెసిడెన్షియల్ బాలికల ఉన్నత పాఠశాలను గురువారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిగతా 3లో

## మడిగెలు కట్టారు... మర్చిపోయారు..

- మున్సిపల్ అధికారుల తీరు వేరు
- రూ 30 లక్షల ప్రజాధనం వృధా
- లబ్ధిదారులకు కేటాయించేది ఎప్పుడో
- అభివృద్ధి పేరుతో నిధులు దుర్వినియోగం
- అసాంఘిక కార్యకలపాలకు అడ్డాగా మడిగలు



శిలాఫలకం

మహేశ్వరం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 23): రాజుల సొమ్ము రాళ్ళ పాలు అన్న చందనగా తుక్కుగూడ మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్న తీరు స్పష్టంగా కనిపిస్తుంది. ఇండ్ల యజమానులు,
వ్యాపారుల నుంచి పన్నుల రూపంలో మున్సిపల్ అధికారులు వసూలు చేసిన నిధులు ప్రజలకు ఉపయోగపడే విధంగా వ్యయం చేయాలి. మున్సి పాలిటీలో అర్హులైన కూరగాయల వ్యాపారులకు,
చిన్నాచితక వ్యాపారులకు, వ్యాపారం చేసుకునే విధంగా వీధి వ్యాపారుల విక్రయ దారుల సముదాయం నిర్మించడం జరిగింది. మిగతా 2లో



నిరుపయోగంగా మాడిగెలు

# బైకును ఢీ కొన్న కారు : ఇద్దరికి గాయాలు

కొందుర్గు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 23): బైక్‌ను కారు ఢీ కొనడంతో ఇద్దరికి గాయాలైన సంఘటన బుధవారం రాత్రి మండల కేంద్రం శివారులో జరిగింది. స్థానిక ఎస్సై ఎల్ రవీందర్ నాయక్ కథనం మేరకు... వికారాబాద్ జిల్లా పూడూరు మండల పరిధిలోని తుర్క ఎనికేపల్లి గ్రామానికి చెందిన మంటి మధు, కొందుర్గు మండల కేంద్రానికి చెందిన కాడిగళ్ల నర్సింలు మండల కేంద్రం శివారులో ఉన్న బంజారా పరిశ్రమలో కార్మికులుగా పనిచేస్తున్నారు. బుధవారం రాత్రి యాథావిధిగా తమ విధులు ముగించుకొని, మధు, నర్సింలు కొందుర్గు కు బయలు దేరగా, మార్గ మధ్యలో జిల్లాపరిషత్ పాఠశాల సమీపంలో నుంచి వెళ్తుండగా, వెనుక నుంచి వచ్చిన ఓ కారు బైక్‌ను ఢీ కొట్టింది. బైక్‌ను కారు ఢీ కొనడంతో మధు, నర్సింలు బైక్ పై నుంచి కింద పడడంతో ఇద్దరికి గాయాలు అయ్యాయని ఎస్సై వివరించారు. బాధితుడు మధు ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## డీసీసీ పీఠం కోసం

# హోరాహోరి..!



**మొదటిపేజీ తరువాయి...** ఈ పీఠం ఎవరికి దక్కుతుందనే ఉత్కంఠ నెలకొంది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి ఆశీస్సులు ఉన్నవారికే పీఠం దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఎవరికి వారే పదవిపై ధీమాగా ఉన్నారు. పీసీసీ స్థాయిలో చర్చించిన నాయకులు, కార్యకర్తల్లో ఎక్కువ మంది కోరిన వ్యక్తి.. ఐదేళ్లుగా పార్టీకి చేసిన సేవలు, భవిష్యత్‌లో కలిగే లాభాలను బేరీజు వేసుకొని ఎంపిక చేయనున్నారు. మరో రెండురోజుల్లో జిల్లా అధ్యక్షుడి పేరును ప్రకటించాలని పీసీసీ నిర్ణయించినట్లు కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. డీసీసీ అధ్యక్షుడి పీఠం ఎవరికి దక్కుతుందనే ఉత్కంఠకు మరో రెండు రోజుల్లో తెరపడనుంది.

డీసీసీ పీఠం కోసం పైరవీలు..

డీసీసీ పీఠంపై దక్కించుకునేందుకు నేతలు రహస్యంగా కసరత్తులు మొదలు పెట్టారు. కొందరు మంత్రులు, ఎమ్మెల్యేల వద్దకు వెళ్లి మద్దతు కోరుతున్నారు. మరి కొందరు పార్టీ ప్రధాన నేతలను ఆశ్రయిస్తున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నందున డీసీసీ అధ్యక్షులకు మరిన్ని అధికారాలు ఇస్తామని ఇటీవలే పార్టీ ప్రకటించింది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల టికెట్ల కేటాయింపుల్లో డీసీసీ ప్రెసిడెంట్ కీలకం కానుండటంతో పదవికి డిమాండ్ పెరిగింది. డీసీసీ పీఠం కోసం ఆశావహులు చూస్తుండగా, తమ అనుచరులకే పదవి దక్కేలా పైరవీలు చేస్తున్నారు.

రాజిరెడ్డి పేరు ప్రచారం?

డీసీసీ అధ్యక్ష పదవి రాజిరెడ్డికే వస్తుందన్న ప్రచారం పార్టీలో జోరుగా సాగుతోంది. రాజిరెడ్డి డీసీసీ పదవికి అనర్హుడని పలువురు పార్టీ సీనియర్ నేతలు ఆరోపిస్తున్నారు. రాజిరెడ్డి వరంగల్ జిల్లాకు సంబంధించిన వ్యక్తి అని 2023లో వరంగల్ జిల్లాలోని ఓ నియోజకవర్గం నుంచి పార్టీ టికెట్ ఆశించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆయన రాజేంద్రనగర్‌లో నివాసముంటున్నట్లు పేర్కొన్నారు. స్థానికేతరుడైన రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీలకు వచ్చి ఐదేళ్లు నిండలేవని, డీసీసీ పదవి ఎలా కట్టబెడుతారని పార్టీ నేతలు మండి పడుతున్నారు. రాజిరెడ్డిని డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి ప్రోత్సహిస్తున్నట్లు, రాజిరెడ్డి వద్దంటూ.. మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన కొందరు నేతలు సంతకాలు చేసి ఏఐసీసీకి సమర్పించినట్లు సమాచారం. పార్టీలో ఉండి పార్టీ కోసం సేవ చేసిన నేతకు డీసీసీ పగ్గాలు అప్పగించాలని డిమాండ్ చేస్తున్నారు.

డీసీసీ పీఠం పశ్చిమ రంగారెడ్డికి దక్కేనా?

ఇప్పటి వరకు జిల్లా పగ్గాలు చేపట్టిన వారిలో ఇబ్రహీంపట్నం, మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన నేతలే ఉన్నారు. ఉమ్మడి రంగారెడ్డి పాలనలో కూడ మేడ్చల్ జిల్లాకు చెందిన వ్యక్తే డీసీసీ పగ్గాలు చేపట్టారు. పశ్చిమ పశ్చి రంగారెడ్డి జిల్లాకు డీసీసీ పదవికి దక్కడం లేదు. పశ్చిమ రంగారెడ్డికి న్యాయం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు.

డీసీసీ అధ్యక్ష పదవి ఏ వర్గానికో?

పదవిని ఓసికి కేటాయిస్తారా? బీసీకి కేటాయిస్తారా? ఎస్సీ, ఎస్టీ వర్గాలకు దక్కుతుందా అని తేలనప్పటికీ... అయా వర్గాలకు చెందిన పలువురు ఆశావహులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సారి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవిని ఎస్సీకి ఇవ్వాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. ఇప్పటి వరకు డీసీసీ చీఫ్‌గా పదవి చేపట్టిన వారిలో ఓసీ, బీసీ నేతలున్నారు. జిల్లా ఏర్పడిన తర్వాత మొట్ట మొదటి సారిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన నేత బిక్షపతిగౌడ్, ఆ తర్వాత మైనార్టీ నేత డీసీసీ పదవి చేపట్టారు. అనంతరం మేడ్చల్ నియోజకవర్గానికి చెందిన మరో బీసీ నేత కేఎం ప్రతాప్ అత్యధిక కాలం కాలం అధ్యక్ష పదవిని అనుభవించారు. జిల్లా పునర్విభజన తర్వాత క్యామ మల్లేష్ రెండు సార్లు పదవి చేపట్టారు. ఇబ్రహీంపట్నం అసెంబ్లీ స్థానానికి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు 'క్యామ' పార్టీ టికెట్‌ను ఆశించారు. పార్టీ నుంచి ఆయనకు టికెట్ దక్కక పోవడంతో బీఆర్ఎస్‌లోకి చేరారు. ఈ సమయంలో డీసీసీ పగ్గాలను చేవెళ్ల మండలం ముడిమ్యాలకు చెందిన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన పడాల వెంకటస్వామికి అప్పగించారు. వెంకటస్వామికి జిల్లా పగ్గాలు ఇలా అప్పగించి ఆలా తిరిగి లాక్కున్నారు. జిల్లా సారిధిగా చల్లా నర్సింహారెడ్డికి అవకాశం దక్కింది. 2019 ఫిబ్రవరి నుంచి 2023 మే 16 వరకు డీసీసీ అధ్యక్షుడిగా కొనసాగారు. జిల్లాలో రాహుల్ గాంధీ జోడో యాత్రా విజయవంతంగా కావడంతో అధిష్టానం మరోసారి ఆయనకు డీసీసీ పగ్గాలు అప్పగించింది. జిల్లాలో సమర్థుడైన ఎస్సీ అభ్యర్థికి డీసీసీ పగ్గాలు అప్పగించాలన్న డిమాండ్ వ్యక్తమవుతోంది.

# అక్రమ అరెస్టులతో బీసీల ఉద్యమాన్ని ఆపలేరు...



▶▶ బీసీలపై రాష్ట్ర ప్రభుత్వానిది కపట ప్రేమ ▶▶ బీసీలను విస్మరించిన ప్రభుత్వాన్ని గద్దె దింపుతాం ▶▶ బీసీల హక్కుల కోసం ఎంతటి ఉద్యమానైనా చేపడుతాం

చేవెళ్ల నియోజకవర్గం బీసీ సం ▶▶ క్షేమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటయ్య

శంకర్ పల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 23) అక్రమ అరెస్టులతో బీసీల ఉద్యమాన్ని ఆపలేరని చేవెళ్ల నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటయ్య అన్నారు. గురువారం రోజున జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు రాజ్ భవన్ ముట్టడికి బీసీ నాయకులతో బయలుదేరుతుండగా ఆయనను మొకిల పోలీసులు ఇంటి వద్ద ముందస్తు అరెస్టు, గృహనిర్బంధం చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలపై రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కపట ప్రేమ చూపిస్తున్నారని అన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ ఇస్తామని కళ్ళు బోల్లు మాటలు చెప్పి మోసం చేశారని అన్నారు. ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ చట్టపరంగా చేయకుండా, రిజర్వేషన్ రాదని తెలిసే ఎన్నికలకు వెళ్లారని తెలిపారు. ప్రభుత్వం చేసిన మోసాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర పార్టీలపై మోపుతున్నారని అన్నారు. బీసీలను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని హెచ్చరించారు. బీసీలపై ఉద్యమం చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులను ముందస్తు అరెస్టు చేయడం ప్రభుత్వ పిరికిపంద చర్య అని అన్నారు. నిజంగా ప్రభుత్వానికి బీసీలపై ప్రేమ ఉంటే అన్ని పార్టీలను కలుపుకొని ప్రధానిని కలవాలని, కేంద్రంపై ఒత్తిడి తెచ్చి బీసీలకు న్యాయం చేయాలని తెలిపారు. పార్టీలపరంగా కాకుండా బీసీలకు రావలసిన రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. బీసీలను మోసం చేసే ఏ పార్టీని కూడా ఎన్నికల్లో గెలవనీయమని హెచ్చరించారు. రాహుల్ గాంధీ బీసీలపై ప్రేమ ఉంటే, ఎన్నికలలో కామారెడ్డి డిక్లరేషన్కు కట్టుబడి బీసీల కోసం పోరాటం చేయాలని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, బీసీలకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు అండగా అన్ని పార్టీలు బీసీలతో కలిసి నడవాలని తెలిపారు. బీసీలకు న్యాయం చేయకపోతే మరిన్ని ఉద్యమాలు చేస్తామని, అక్రమ అరెస్టులకు తాము భయపడేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మడిగెలు కట్టారు... మర్చిపోయారు..

**మొదటిపేజీ తరువాయి...** మున్సిపాలిటీ సనరల్ ఫండ్‌నుండి రూ 30 లక్షల నిధులతో నిర్మించినప్పటికీ వాటిని చిన్న వ్యాపారులకుకేటాయించకపోవడంతో అవన్నీ నిరుపయోగంగాను మిగిలిపోయాయి.రోడ్లపై కూరగాయలు పెట్టి అమ్ముకుండా ఈ మడిగెలను నిర్మించారు. మున్సిపాలిటీలోని రావిరాల 5వ వార్డు లో రూ 30 లక్షల వ్యయంతో మడిగెలు నిర్మించారు. సదరు మడిగెల నిర్మాణం కోసం నాటి విద్యా శాఖ మంత్రి,స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి స్వయంగా నాటి మున్సిపల్ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్, పాలకవర్గంతో కలిసి 2023 ఆగస్టు 26న శంకుస్థాపన చేశారు. అనంతరం వ్యాపారులకు అనుకూలంగా ఉండేందుకు మడిగెల నిర్మాణం కూడా జరిగింది. ఇది ఇలా ఉండగా అర్హులైన వారికి వాటిని కేటాయించకుండా కుక్కలకు,పందులకు నిలయంగా మారింది. అయినప్పటికీ దాని నిర్మాణం కూడా సుమారు 3 సంవత్సరాలు అవుతున్నప్పటికీ నిర్మాణాలు పూర్తి అయిన అర్హులైన వారికి ఎందుకు అందించడంలేదనే ప్రశ్న ప్రజల నుండి ఉత్పన్నం అవుతుంది. మున్సిపాలిటీకి వచ్చిన ఆదాయం నుంచి సుమారు రూ 30 లక్షల వ్యయంతో మడిగెలు ఎందుకు నిర్మించారు అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు.దీనిని దుర్వినియోగం అవుతుందన్న విమర్శలు కూడా పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ఈ నిర్మాణాలు కేవలం కాంట్రాక్టర్లకు, ప్రజాప్రతినిధులకు కోసమే ఆర్థిక లాభం చేకూర్చే విధంగానే జరిగాయి అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై సామాన్య ప్రజలను ఎవరిని కదిలించిన ఎందుకు అందించడం లేదని అంటూ పెదవి విరుస్తున్నారు. ప్రజలనుంచి పన్నుల రూపంలో వసూలు చేసిన నిధులను ప్రజలకు ఉపయోగపడే విధంగా, అభివృద్ధి పనులు చేపట్టాల్సిన మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై సర్వ ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేకమైన దృష్టి సారించి రోడ్ల వెంట ఉన్న కూరగాయలు, పండ్ల వ్యాపారులకు ఆ మడిగెలను కేటాయింప చేసేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ప్రజాధనంతో నిర్మించిన మడిగెలను ఉపయోగంలోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. నానాటికి పెరుగుతున్న మున్సిపాలిటీ లో నివాసం ఉంటున్న ప్రజలకుచ అందుబాటులో వ్యాపారులను కూరగాయల ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## బస్సు ఢీకొని ద్విచక్ర వాహన దారుడికి తీవ్రగాయాలు



కందుకూరు, మేజర్ (అక్టోబర్ 23):బస్సు ఢీకొని ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలైన ఘటన కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కందుకూరు సీఐ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం నాగర్ కర్నూల్ జిల్లా, కల్వకుర్తి మండల కేంద్రం విద్యానగర్ కు చెందిన మిరియాల కార్తీక్ రెడ్డి 31, వృత్తి రీత్యా ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. కార్తిక్ రెడ్డి హైదరాబాదులోని సైఫాబాద్ ఆనంద్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఈనెల 22 న ఉదయం తన స్వగ్రామమైన కల్వకుర్తికి తన కాంట్రాక్టర్ బైకుపై వెళ్లి అదేరోజు రాత్రి తొమ్మిది గంటల సమయంలో కల్వకుర్తి నుండి హైదరాబాద్ తిరిగి వస్తుండగా హైదరాబాదు నుండి అచ్చంపేట వైపు వెళుతున్న 31-టీ-6730 అను నంబర్ గల ఆర్టీసీ బస్సు కందుకూరు మండలం హెచ్ పి పెట్రోల్ పంపు సమీపంలో ఏ ఎస్ హోటల్ దగ్గర రాత్రి పది గంటల సమయంలో మిర్యాల కార్తిక్ రెడ్డిని ఎదురుగా ఢీకొనడంతో కుడికాలు విరిగి తీవ్ర రక్త గాయాలు అయ్యాయి. పోలీసులు అదే రాత్రి 108 వాహనంలో చికిత్స నిమిత్తం నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడని కాలు తొలగించే పరిస్థితి ఏర్పడిందని,తలకు కడుపులో తీవ్ర గాయాలు అయ్యాయని తెలిపారు. కార్తిక్ రెడ్డి తండ్రి సుదర్శన్ రెడ్డి ఫిర్యాదు మేరకు ఆర్టీసీ డ్రైవర్ పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# భయాన్ని వదిలి మాట్లాడే ధైర్యం పెంపొందించుకోండి

మొదటిపేజీ తరువాయి...
ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ, "ప్రతి క్లాస్ ముగిసిన తర్వాత ఆ క్లాస్‌లో బోధించిన సబ్జెక్టుపై ఎవరో ఒక విద్యార్థి క్లుప్తంగా ఉపన్యాసం ఇవ్వాలి. దాంతో కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగుపడటమే కాకుండా, విషయ అవగాహన కూడా పెరుగుతుంది" అని సూచించారు.

"ఎవరైనా ఆకస్మికంగా మాట్లాడమన్నప్పుడు పరిచయం, బాడీ, ముగింపు అనే మూడు భాగాలతో క్లుప్తంగా మాట్లాడటం అలవాటు చేసుకోండి. ఇది మీ ఆత్మవిశ్వాసాన్ని పెంచి ఆత్మస్థైర్యాన్ని ప్రదర్శించడంలో సహాయపడుతుందని తెలిపారు.



విద్యార్థులకు ఏ సబ్జెక్టు కష్టంగా అనిపిస్తుందో అని కలెక్టర్ అడిగినపుడు వారు "గణితం" అని పేర్కొన్నారు. దీనిపై ఆయన స్పందిస్తూ, "ప్రతి సమస్యకు ఒకే పరిష్కారం ఉండదు. వేరే పద్ధతులు అన్వేషించండి. టీచర్ల సహాయం తీసుకోండి. ప్రత్యామ్నాయ దారులు కనుగొనటానికి ప్రయత్నించండి" అని సూచించారు.

విద్యార్థుల భవిష్యత్తు ప్రణాళికలు తెలుసుకుంటూ కలెక్టర్ వారికి అవసరమైన మార్గనిర్దేశక సలహాలు కూడా అందించారు. "పదవ తరగతి తర్వాత మీ లక్ష్యాలకు అనుగుణంగా సబ్జెక్టులు ఎంచుకుని ఆ రంగంలో ప్రతిష్టను ఏర్పరచండి. కృషితో మంచి మార్కులు సాధించి ఉత్తీర్ణత పొందండి" అని ప్రోత్సహించారు. విద్యార్థులు కలెక్టర్ ఇచ్చిన సూచనలకు సంతోషంతో స్పందించి ధన్యవాదాలు తెలిపారు.



గురుకులంలో వసతులపై ఆరా తీస్తున్న కలెక్టర్

తనిఖీ అనంతరం కలెక్టర్ డైనింగ్ హాల్, వంటశాలను పరిశీలించి మెను ప్రకారం భోజనం అందుతున్నదో లేదో అసిస్టెంట్ ప్రిన్సిపల్ పారిజాతను అడిగి తెలుసుకున్నారు. సిద్ధంగా ఉన్న భోజనాన్ని రుచి చూసి, "ఉప్పు, కారం తక్కువగా ఉన్నట్టే చూసుకోండి. భోజనం నాణ్యతపై ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి" అని సూచించారు. పాఠశాలకు అవసరమైన మౌలిక వసతుల ప్రతిపాదనలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.

ఈ పర్యటనలో కీసర తహసీల్దారు యాదగిరిరెడ్డి,నాగారం కమిషనర్ భాస్కర్ రెడ్డి, పాఠశాల సిబ్బంది సృజన, మల్లిక, భారతి, ఆశ్రియ, పార్వతి, పూర్ణిమ, లైబ్రేరియన్ జ్యోతి,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ ఎయిర్ పోర్టులో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఘన స్వాగతం...



స్పీకర్‌కు స్వాగతం పలుకుతున్న సుధాకర్ రెడ్డి, చాపలా శ్రీనివాస్ ముదిరాజ్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 23):** నార్త్ అమెరికా ఖండంలోని బార్బడోస్ దేశంలో జరిగిన 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (CPA) కాన్ఫరెన్స్‌లో పాల్గొని అనంతరం స్టడీ టూర్లో భాగంగా ఇంగ్లాండ్, ఫ్రాన్స్, ఇటలీ దేశాలలో పర్యటించి గురువారం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం ద్వారా తిరిగి హైదరాబాద్ చేరుకున్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్‌కు వికారాబాద్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు, వ్యక్తిగత సిబ్బంది స్వాగతం పలికారు.

## కీచక ఉపాధ్యాయుడు.. విద్యార్థిని పట్ల
# అసభ్య ప్రవర్తన...

మొదటిపేజీ తరువాయి... పదవ తరగతి విద్యార్థిని పట్ల ఉపాధ్యాయుడు ( రాఘవేందర్ రెడ్డి అసభ్యంగా ప్రవర్తించాడు. బతుకమ్మ సంబరాల నుండి విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు.విద్యార్థిని వాళ్ళ తల్లిదండ్రులకు చెప్పడంతో కుటుంబ సభ్యులు పాఠశాలలో ఉపాధ్యాయులతో పాటు రాఘవేందర్ రెడ్డిని మందలించి మరొకసారి ఇలా చేయవద్దని వేడుకున్నారు.అయినా వారి ప్రవర్తనలో మార్పు రాలేదు.బుధవారం స్కూలు అయిపోయిన తర్వాత విద్యార్థిని చేతి పట్టుకొని మీ ఇంటి దగ్గర వదులుతాను రా అని ఆకతాయి చేష్టలు చేశాడు. భయంతో ఇంటికొచ్చిన బాలిక తల్లిదండ్రులకు ఉపాధ్యాయుడి వికృత చేష్టల గురించి వివరించింది. దీంతో ఆగ్రహానికి గురైన తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సదరు ఉపాధ్యాయుడిపై పోలీసులు పోక్సో కేసు (POCSO Case) నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మేడ్చల్ అథ్లెట్ల ప్రతిభ మెరిసింది..



- హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్‌లో జరిగిన 69వ ఎస్‌జిఎఫ్ జిల్లా అథ్లెటిక్స్ టోర్నమెంట్‌లో పతకాలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్, 23):** హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్‌లో నిర్వహించిన 69వ ఎస్‌జిఎఫ్ మేడ్చల్ జిల్లా అథ్లెటిక్స్ టోర్నమెంట్-కమ్-సెలెక్షన్స్‌లో విద్యార్థులు బుధవారం అద్భుత ప్రతిభ ప్రదర్శించారు. వివిధ పాఠశాలల నుండి పాల్గొన్న బాలబాలికల్లో పలువురు క్రీడాకారులు తమ ప్రతిభతో పతకాలు సాధించి జిల్లాకు గౌరవం తెచ్చిపెట్టారు.

అండర్ 14 గర్ల్స్ విభాగంలో గరిగె అభినయశ్రీ 200 మీటర్ల పరుగులో మరియు లాంగ్ జంప్ విభాగంలో స్వర్ణ పతకాలు సాధించగా, సంగిశెట్టి గౌతమి హై జంప్ విభాగంలో రజత పతకం గెలుచుకుంది. వారి ప్రదర్శన అందరి ప్రశంసలను అందుకుంది.

వీరిద్దరూ రాబోయే పూర్వ రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ జట్లకు ఎంపిక కావడం గర్వకారణమని నిర్వాహకులు తెలిపారు. యువ అథ్లెట్లు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లోనూ ప్రతిభ కనబరచాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ మేడ్చల్ జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శి కిష్టయ్య, స్పోర్ట్స్ స్కూల్ అథ్లెటిక్స్ కోచ్‌లు బోస్, గోపాల్, సిఆర్‌పిఎఫ్ స్కూల్ రాజశేఖర్, తిరుమలరావు, అశోక్‌కుమార్, మల్లికార్జున, భద్రం, సురేంద్ర పాల్గొన్నారు.

కాప్రా మరియు కీసర జోనల్ కార్యదర్శి మనోహర్, తల్లిదండ్రులు అథ్లెట్లను అభినందిస్తూ, "మేడ్చల్ జిల్లా విద్యార్థులు భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లోనూ మెరిపించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం" అని తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో పురోగతి
## సంతృప్తి వ్యక్తం చేసిన ఎంపీడీవో సరిత



ఇందిరమ్మ ఇళ్లను పరిశీలిస్తున్న ఎంపీడీవో

**కందుకూరు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 23):** ప్రభుత్వం గూడులేని ప్రతి ఒక్కరికి అందించాలనే సంకల్పంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. గురువారం మండలంలోని నేదునూరులో ఎంపీడీవో సరిత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంటి నిర్మాణంలో చివరి దశలో ఉండడంతో త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్దిదారులకు సూచించారు. లబ్దిదారులు త్వరగా పూర్తి చేసుకునే విధంగా కృషి చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. కార్యక్రమంలోఎంపీవో గీతా, పంచాయతీ కార్యదర్శి రాజేష్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ మండల కన్వీనర్ ఎండి అఫ్జల్ బేగ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బొర్ర సురేష్, కారోబార్ మధు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..

- పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య
- మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 23)**ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలోని పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే న్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు కొనసాగుతుందని అన్నారు. రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులు ఎవరు కూడా దళారులను నమ్మి మోసపోవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, ఎంపీడీవో రామకృష్ణ నాయక్, అసిస్టెంట్ రిజిస్టర్ కవిత, సీనియర్ ఆడిటర్ అజ్మత్ పాష, పిఏసిఎస్ సీఈవో బక్కారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు వెంకటయ్య, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్, నాయకులు కృష్ణ రెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పోలీసుల విధులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి
- వికారాబాద్ టౌన్ పిఎస్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం



**వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 23):** విద్యార్థులు పోలీసుల విధులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఓపెన్ హౌస్ కార్యక్రమలో భాగంగా వికారాబాద్ పోలీస్ స్టేషన్ లో వికారాబాద్ సిఐ భీమ్ కుమార్ ఆధ్వర్యంలో సిద్ధార్థ పాఠశాల విద్యార్థులకి చట్టాలు, పోలీస్ విధులపై అవగాహనా కల్పించారు. ప్రతి విద్యార్థి పోలీస్ స్టేషన్లో పరిసరాల వివరిస్తూ పోలీసులు ఉపయోగించే ఆయుధాల గురించి కూడా ప్రత్యక్షంగా చూపిస్తూ వివరించారు.డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడు తూ....విద్యార్థులు పోలీసుల విధులు, చట్టాలపై అవగాహన కలిగివుండాలని,ప్రజా భద్రతను కాపాడటం, చట్టాలను పాటించడం, మరియు పౌరుల హక్కులను గౌరవించడం వంటివి సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.చట్టబద్ధమైన ఉత్తర్వులను పాటించడం, నేరాలను నివారించడం, ప్రజలకు సహాయం చేయడం పోలీసుల ముఖ్య విధులు పైన విద్యార్థి దశ నుండి తెలుసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు గిరన్న, ప్రవీణ్, మీనాక్షిలు పాల్గొన్నారు.

## నకిలీ పత్రాలు చూపించి 1,21,30,000 రూపాయలకు భూమి అమ్మకం..

మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 23)ః భూములు కొనుగోలు చేసే సమయంలో అన్ని భూ పత్రాలు చూసి కొనుగోలు చేయాలని నార్సింగి పోలీసులు అన్నారు. నార్సింగి పోలీస్‌స్టేషన్‌లో సైబరాబాద్ పరిధిలో జరిగిన భూ సంబంధింత కేసులో భాగంగా పోలీసులు మాట్లాడుతూ ఎ. శ్రీకాంత్ మరియు అతని భాగస్వాములు ధరణి ఇన్ఫ్రా పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తూ దీనిలో భాగంగా పుప్పాలగూడలోని అన్‌క్లైమ్డ్ ఓపెన్ ప్లాట్ నెంబర్ 790 (200 స్క్వేర్‌యార్డ్స్) భూమిని కొనుగోలు చేసి మోసపోయినట్లు వారు ఫిర్యాదు చే శారన్నారు. వివరాల్లోకి వెళితే పుప్పాలగూడలోని అన్‌క్లైమ్డ్ ఓపెన్ ప్లాట్ నెంబర్ 790 కొనుగోలు చేయగా నిందితులు బాలాపూర్‌కి చెందిన ఏదులాపురం శంకర్‌రెడ్డి, పులివెందులకి చెందిన సాముల కిరణ్‌కుమార్, జగదీష్‌రెడ్డి చనిపోయిన సూర్యప్రకాశ్ అను వ్యక్తి నకిలీ ఆధార్‌కార్డు మరియు పాన్ కార్డు తయారు చేసిన ఇంకొక వ్యక్తి యొక్క నకిలీ ఆధార్‌కార్డు మరియు పాన్ కార్డు తయారు చేసి ఇతనే సూర్యప్రకాశ్ అని రిజిస్ట్రేషన్ ఆఫీస్ నందు హాజరుపరిచి కొనుగోలు దారుడు శ్రీకాంత్ వద్ద నుండి 1,21,30,000 రూపాయలు తీసుకొని మోసం చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు నిందులను అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా వారికి జ్యూడిషియల్ రిమాండ్‌కి పంపించడం జరిగిందన్నారు. ఇంకా ఇతర నిందితుల కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ముగిసిన మద్యం టెండర్ల ప్రక్రియ

**249 వైన్ షాపులకు 15,898 దరఖాస్తులు** **ఈనెల 27న లక్కీ డ్రా, మద్యం దుకాణాల కేటాయింపు**



రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 23) :కొత్త మద్యం షాపుల లైసెన్స్‌ల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ గురువారం సాయంత్రంతో ముగిసింది. జిల్లాలోని 249 మద్యం షాపులకు 15,898 దరఖాస్తులు వచ్చాయి. వీటి ద్వారా ప్రభుత్వానికి రూ. 476.94 కోట్లు సమకూరింది. ఈనెల 27న శంషాబాద్‌లోని మల్లికా గార్డన్‌లో వైన్ షాపులకు డ్రా నిర్వహించనున్నారు.

గత వారం బీసీ బంద్, కొన్ని బ్యాంకులకు సెలవులు ఉండటంతో దరఖాస్తు చేసుకోలేకపోయామని పలువురు విజ్ఞప్తి చేయడంతో, ఎక్సైజ్ శాఖ గడువును మరో రెండు రోజులు పొడిగించింది. వాస్తవానికి ఈ గడువు రెండు రోజుల క్రితమే ముగియాల్సి ఉండగా అభ్యర్థుల సౌకర్యం కోసం అక్టోబర్ 23 వరకు పొడిగించారు. చివరి రోజు దరఖాస్తుల సంఖ్య ఎక్కువగా వచ్చే అవకాశం ఉండటంతో ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక కౌంటర్లు, హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేశారు. ఆన్‌లైన్‌తో పాటు, నిర్దేశిత కౌంటర్లలో దరఖాస్తులను స్వీకరించారు. ఈ సారి మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటుంది. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ముగియడంతో ఈనెల 27న లాటరీ పద్ధతిలో మద్యం దుకాణాలను కేటాయించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తుంది. శంషాబాద్‌లోని మల్లికా గార్డన్‌లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజల సమక్షంలో, పూర్తి వీడియా రికార్డింగ్‌తో లక్కీ లాటరీ తీయనున్నారు.

249 షాపులకు 15,898 దరఖాస్తులు

రంగారెడ్డి జిల్లాలో సరూర్‌నగర్, శంషాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్‌లు ఉండగా మొత్తం మొత్తం 249 మద్యం షాపులు ఉన్నాయి. శంషాబాద్ పరిధిలో 111 మద్యం షాపులు, సరూర్‌నగర్ పరిధిలో 138 మద్యం షాపులున్నాయి. గత నెల 26వ తేది నుంచి అక్టోబరు 18 వరకు 15,710 దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తుల స్వీకరణ గడువు ఈనెల 23 వరకు పొడిగించారు. చివరి రోజు గురువారం రాత్రి 11 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా 249 మద్యం షాపులకు ఇప్పటి వరకు 15,898 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తుల ద్వారా రూ. 476.94 కోట్లు ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది. శంషాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్ పరిధిలో మరో 50 దరఖాస్తులు పెరిగే అవకాశాలున్నాయి.

అంచనాలకు బిన్నంగా దరఖాస్తులు..!

ఎక్సైజ్‌శాఖ అంచనాలకు బిన్నంగా దరఖాస్తుల సంఖ్య తక్కువగా ఉన్నాయి. ఈ పరిస్థితికి అనేక రాజకీయ ఆర్థిక కారణాలతో పాటు ఇతర కారణాలు కూడ ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో రూ.2 లక్షలు ఉన్న దరఖాస్తు ఫీజును ఈ సారి రూ.3 లక్షలకు పెంచారు. ఈ మొత్తం డబ్బులను లైసెన్స్ దక్కినా.. దక్కక పోయినా? తిరిగి చెల్లించరు. దరఖాస్తు దారులపై ఈ అదనపు ఆర్థిక భారం పడటం కూడా స్పందన తగ్గడానికి ఒక కారణంగా భావిస్తున్నారు. అలాగే భూ విక్రయాలు తగ్గిపోవడం.. చేతిలో ఆశించిన స్థాయిలో డబ్బు లేకపోవడం, నిర్వహణ ఖర్చులు రెట్టింపు కావడం వంటివి మద్యం టెండర్లపై తీవ్ర ప్రభావం చూపుతోంది. తెలంగాణలో అత్యధిక మద్యం అమ్మకాలు జరిగే రంగారెడ్డి జిల్లాలో ఇప్పటి వరకు ఆశించిన స్థాయిలో దరఖాస్తులు రాకపోవడం ఎక్సైజ్‌శాఖను ఆశ్చర్యానికి గురి చేస్తుంది. గతంతో పోలిస్తే ఈ సారి కొన్ని ప్రాంతాల్లో మద్యం షాపుల సంఖ్య పెరిగింది. లైసెన్స్ ఫీజు కూడా గతం కంటే లక్ష పెంచేశారు. దీనికి తోడు ప్రతి నెలా గుడ్‌విల్ పేరుతో వ్యాపారులు ఎక్సైజ్ శాఖ అధికారులకు భారీగా డబ్బులు చెల్లించుకోవాల్సి వస్తుందంటున్నారు. మద్యం షాపు దక్కించుకున్న వ్యాపారి గుడ్‌విల్ కింద లక్ష నుంచి రెండు లక్షల వరకు ఇచ్చుకోవాల్సి వస్తుందంటున్నారు.

గత మద్యం పాలసీలో..

గత మద్యం పాలసీలో శంషాబాద్ సరూర్‌నగర్ ఎక్సైజ్ సూపరిండెంట్ పరిధిలో మొత్తం 21,615 దరఖాస్తులు స్వీకరించారు. వైన్‌షాపుల దరఖాస్తులతో రూ.432.30 కోట్ల ఆదాయం సమకూరింది. ఈ సారి అబ్కారీశాఖకు ఆశించనాలు తలకిందులయ్యాయి.

## హిందువులపై, హిందు దేవాలయాలపై దాడులను ఖండిస్తున్నాం

**బీజేపీ మండల ప్రధానకార్యదర్శి గౌర ప్రభాకర్**



కందుకూరు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 23): హిందువులపై, హిందూ దేవాలయాలపై దాడులను ఖండిస్తున్నామని మాజీ సర్పంచ్, మండల ప్రధానకార్యదర్శి గౌర ప్రభాకర్ అన్నారు.పోచారం సమీపంలో గోరక్షకుడు ప్రశాంత్ సింగ్ సోనుపై ఎంఐఎం గుండాలు దాడి హేయమైన చర్య అని అన్నారు. హిందువులు ఏకమవుతారనే నిజాన్ని గ్రహించిన ప్రభుత్వం పన్నిన కుట్రతో ప్రశాంత్ సింగ్ లాంటి వారిపై దాడులకు పాల్పడు తున్నారన్నారు. ఎంఐఎం అజెండాతో నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలన గుర్తు చేస్తుందన్నారు.రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించిపోయాయని ఆరోపించారు. హిందూ సమాజంపై జరుగుతున్న అగయిత్యాలు భారతీయ జనతాపార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆయన తెలిపారు.

## ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ మార్పుకై రైతుల దీక్ష



కేశంపేట, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 23): రీజినల్ రింగు రోడ్డు అలైన్‌మెంట్ మార్చాలంటూ కేశంపేట మండలం నిర్దవెల్లి, తొమ్మిదిరేకుల గ్రామాల రైతులు గురువారం మండల కేంద్రంలో ఒకరోజు రిలే దీక్షకు పూనుకున్నారు. రీజినల్ రింగు రోడ్డులో నిరుపేద రైతుల భూములు కోల్పోకుండా ప్రభుత్వం అలైన్‌మెంట్ మార్చాలని రైతులు డిమాండ్ చేశారు. రైతుల దీక్షకు షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, సీపీఎం నాయకులు జగన్, శ్రీనునాయక్, బేరి శ్రీనివాస్, వెంకటయ్య మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమయ్య, కృష్ణారెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, కృష్ణయ్యగౌడ్, గోవర్ధన్‌గౌడ్, రంగయ్య, జంగయ్య, శ్రీనివాస్‌రెడ్డి, చెన్నారెడ్డి, బుచ్చిరెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి పథకం చెక్కుల పంపిణీ





మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 23): మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామపంచాయతికి చెందిన లబ్ధిరులకు రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి పథకం ద్వారా మంజూరుచేసిన చెక్కులను గురువారం మండల కాంగ్రెస్‌అధ్యక్షులు, ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతి పరిధిలోని కొల్కులపల్లి, రాజీవ్‌నగర్‌తాండలకు చెందిన పిట్టల పద్మమ్మ, మొగుతాల అలివేలు, గడల రాములమ్మ, సిరగోని మంగమ్మ, మేరావత్ మారోని, మేరావత్ కంసాలి, విజయ, కట్ట యాదమ్మ, చిట్టుపోల్ ధనలక్ష్మిలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన కళ్యాణలక్ష్మి పథకం చెక్కులను స్థానిక నాయకులతో కలిసి బికెఆర్ పంపిణీ చేశారు. అదేవిధంగా మండల పరిధిలోని ఇర్విన్ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండల ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డిలతో యువజన నియోజకవర్గ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేతలు సూధిని శ్రీనివాస్‌రెడ్డి, బొడ్డు యాదయ్య, ఎర్కలి శివగౌడ్‌లు పంపిణీ చేశారు.

## బీసీ మహాధర్నాను జయప్రదం చేయండి

**బీసీ, ఎస్సీ ,ఎస్టీ జేఏసీ జిల్లా నాయకుడు గ్యార ప్రదీప్**



మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 23) : నేడు ఇందిరాపార్క్‌లో జరిగే బీసీ మహాధర్నాను జయప్రదం చేయాలని బీసీ, ఎస్సీ ,ఎస్టీ జేఏసీ జిల్లా నాయకుడు గ్యార ప్రదీప్ పిలుపునిచ్చారు. గురు వారం ఆయన మండల కేంద్రంలో మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ... బీసీ రిజర్వే షన్లు 42 శాతం సాధించడం కోసం జస్టిస్ ఈశ్వరయ్య, బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ కన్వీనర్ విశారదన్ మహరాజ్, చైర్మన్ టి.చిరంజీవులు రిటైర్డ్ ఐఏఎస్, ఈ ముగ్గురి ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. నేడు ఇందిరా పార్క్ వేదికగా 42 శాతం బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్‌తో మహాధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహాధర్నాకు బీసీలు, యువకులు, విద్యావంతులు మేధావులు అధిక సంఖ్యల్లో హాజరు కావాలని కోరారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



కేశంపేట, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 23)

కేశంపేట మండలం కొండారెడ్డిపల్లిలో ఆకస్మికంగా మృతి చెందిన దమ్మగళ్ల సాయిలు కుటుంబానికి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కానం ప్రేమ్‌కుమార్‌గౌడ్ రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేసి సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, దశరథ్, శ్రీశైలం, పెబ్బి రాజు, యాదగిరి, మహేందర్, మాధవులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు కొత్తపేటలో వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

కేశంపేట, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 23): కేశంపేట మండలం కొత్తపేట పీఏసీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించనున్నట్లు చైర్మెన్ జగదీశ్వర్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని గ్రామాల రైతులు, పీఏసీఎస్ పాలకవర్గ సభ్యులు హాజరు కావాలని ఆయన కోరారు.

# విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించాలి...

- జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్
- జిల్లా విద్యాధికారి రేణుకాదేవి



కేజీబీవీలో పరిసరాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్, డిఇఓ

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 23):** విద్యార్థులకు మెరుగైన విద్య బోధన అందించాలని అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా విద్యాధికారి రేణుకాదేవి సూచించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ, కరణం వెంకట్రావు మెమోరియల్ పాఠశాలలను గురువారం సందర్శించారు. విద్యాబోధన, వసతులు, పాఠశాల స్థితిగతులు, నిర్వహణను అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది విద్యార్థులు ఉన్నారని ఆరా తీశారు. ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. సబ్జెక్టుల వారీగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని చెప్పారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ.. పాఠశాలలో ఏదైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని సూచించారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటిడబ్ల్యుఓ కమలాకర్ రెడ్డి, మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్, కెవియం కరస్పాండెంట్ ప్రహ్లాద్ రావు, కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవీ కిషన్, తదితరులు ఉన్నారు.



# ముగిసిన మద్యం టెండర్ల ప్రక్రియ

## జిల్లాలో 59 మద్యం షాప్‌లకు 1808 ధరఖాస్తులు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 23)**ః మద్యం టెండర్ల ప్రిక్రియ నిన్నటితో ముగిసింది. 2025-27 సంవత్సరానికి గాను వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా 59 మద్యం షాప్‌లకు మొత్తం 1808 ధరఖాస్తులను ఎక్సైజ్ అదికారులు స్వీకరించారు. ఈ మద్యం టెండర్ల ధరఖాస్తు ప్రక్రియ సెప్టెంబర్ 26 నుండి మొదలు కాగ అక్టోబర్ 18 వరకు 1750 ధరఖాస్తులను స్వీకరించారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా బిసి బందు కార్యక్రమం నిర్వహించినందున ధరఖాస్తు దారులకు ఆటంకం కలుగడంతో ఎక్సైజ్ కమీషనర్ ఆదేశాల మేరకు మరో మూడు రోజులు దరఖాస్తు ప్రక్రియను పొడిగించారు. పొడిగించిన మొదటి రోజు జిల్లాలో ధరఖాస్తులు ఏమి రాకపోగా రెండవ రోజు 7 ధరకాస్తులు, మూడవ రోజు 51 ధరఖాస్తులు వచ్చాయి. దీంతో మొత్తం ధరఖాస్తుల సంఖ్య 1808కు చేరింది. ఇందులోవికారాబాద్ స్టేషన్ పరిధిలోని 12 షాప్‌లకు 484, పరిగి 15 షాప్‌లకు 481, తాండూరు స్టేషన్ 18 షాప్‌లకు 452, మోమిన్‌పేట్ 6 షాప్‌లకు 187, కోడంగల్ 8 షాప్‌లకు 204 ధరఖాస్తులు నమోదు అయ్యాయి.

# నిత్యం ప్రజలతో మమేకమై కమిషనర్ వెంకట్ రెడ్డి పర్యటనలు

## సమస్యల గుర్తింపు పరిష్కారాలు... అక్రమాలపై చర్యలు



దమ్మాయిగూడ నాసిన్ చెరువు కట్టపై సిసి వేస్తున్న కమిషనర్

**కీసర,మేజర్ న్యూస్, (అక్టోబర్ 23) :** దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని ఏ గ్రామంలో సమస్య వచ్చినా అప్పటికప్పుడు పరిష్కారంకై ముందడుగు వేస్తున్నాడు కమిషనర్ నూకల వెంకట్ రెడ్డి. తెల్లవారు మొదలు ప్రతిరోజు మున్సిపల్ పరిధిలో సానిటేషన్, టౌన్ ప్లానింగ్, సిబ్బందితో కలసి పర్యటన చేస్తున్నారు. గ్రామస్థులతో మమేకమై సమస్యలు వింటూ సాధ్యమైనంతవరకు అక్కడికక్కడే పరిష్కారం చూపెడుతూ ముందుకుసాగుతున్నాడు.

**ఎన్నో ఏండ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం...**

దమ్మాయిగూడ నాసిన్ చెరువు కట్ట పూర్తిగా గుంతలమాయమై వాహనదారులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు. రోడ్డుకు మరమ్మతులు చేపించాలని



కాలనీ వాసులతో పర్యటన చేస్తున్న కమిషనర్ వెంకట్ రెడ్డి

స్థానికుల నుండి అనేక వినతులు రావడంతో కమిషనర్ వెంకట్ రెడ్డి స్పందించారు. చెరువు కట్టపై సీసీ రోడ్డు నిర్మాణం పనులను మున్సిపల్ నిధులు 40లక్షలతో ప్రారంభించారు. చీర్యాల పరిధిలోని బాలాజీ ఎంక్లేవ్ కాలనీలో కాలనీ వాసులతో చర్చలు జరిపి పెద్ద చెరువు బఫర్ జోన్ గుర్తింపు కోసం సర్వే నిర్వహించారు. అధికారులు సంబంధిత రికార్డులను పరిశీలించి, భవిష్యత్తులో ఏవైనా నిర్మాణాలు లేదా పనులు బఫర్ జోన్ నిబంధనలకు విరుద్ధంగా జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామంటూ హెచ్చరించారు.

అనంతరం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని అహ్మద్ గూడ నుండి కీసర రింగ్ రోడ్డు వరకు మధ్యలో ఉన్న చెట్లకు రంగులతో అందంగా అలంకరించాలని సిబ్బందికి ఆదేశాలు జారిచేసి ప్రజయ సాయి గార్డెన్ కాలనీలో ప్రజలతో కలిసి వారి సమస్యలు విన్నారు. కాలనీ వాసులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కార దిశగా తక్షణ చర్యలు తీసుకునేలా మున్సిపల్ అధికారులకు ఆదేశాలు ఇస్తున్నట్లు కమిషనర్ వెంకట్ రెడ్డి తెలియజేశారు.



అహ్మద్ గూడ-కీసర రింగు రోడ్డు మధ్య చెట్టుకు రంగుల వేస్తున్న దృశ్యం



ప్రజాసాయి కాలనీ వాసుల సమస్యలు వింటున్న కమిషనర్

# కరణ్ కోట్ ఇంచార్జీ ఎస్ఐగా విఠల్ రెడ్డికి బాధ్యతలు....

తాండూరు రూరల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 23):కరణ్ కోట్ ఇంచార్జ్ ఎస్ఐగా యాలాల ఎస్ఐగా పని చేస్తున్న పి. విఠల్ రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. కరణ్ కోట్ ఎస్ఐ గా పని చేస్తున్న రాథోడ్ వినోద్ సెలవుపై వెళ్లడంతో ఇంచార్జీ ఎస్ఐగా విఠల్ రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఎస్ఐ విఠల్ రెడ్డి నాలుగు రోజుల పాటు కరణ్ కోట్ ఎస్ఐగా విధులు నిర్వర్తించనున్నట్లు సమాచారం.




# కీసర నూతన తహసీల్దార్‌గా యాదగిరి రెడ్డి బాధ్యతలు



**కీసర,మేజర్ న్యూస్,(అక్టోబర్ 23):** కీసర మండల నూతన తహశీల్దార్ గా యాదగిరిరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. కీసర తహశీల్దార్ గా విధులు నిర్వహించిన అశోక్ కుమార్ కుత్బుల్లాపూర్‌కి బదిలీపై విషయం తెలిసిందే. ఈ మేరకు షామీర్ పేట మండల తహశీల్దార్‌గా విధులు నిర్వహించిన యాదగిరి రెడ్డి బదిలీపై గురువారం కీసర తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం రెవెన్యూ సిబ్బందితో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు ఆయన కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు.



# ప్రమాదవశత్తు చెరువులో పడి ఓ వ్యక్తి మృతి..



తాండూర్ రూరల్ ,మేజర్ న్యూస్ (అక్టోబర్ 23):ప్రమాదవశాత్తు చెరువులో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చెంగోల్ గ్రామానికి చెందిన కురువ మల్లప్ప ( మృతుడు 40 సంవత్సరాలు ) చెంగోల్ గ్రామంలో ఉన్న చెరువులో ఉన్న బర్రెను కొట్టడానికి వెళ్లిన ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయి మృతి చెందినట్లు తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు చెరువులో వెతికి శవాన్ని గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# భర్త అదృశ్యంపై భార్య ఫిర్యాదు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 23):భర్త అదృశ్యంపై భార్య ఫిర్యాదు చేసిన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం, మామిడిపల్లి గ్రామం, రంగనాయకుల కాలనీలో నివాసముంటున్న దేరంగుల ప్రేమలత రాజేష్, దీపావళి పండుగ సందర్భంగా తన ఇద్దరు పిల్లలతో కలిసి యాచారం మండలం, మల్కిజ్ గూడ గ్రామంలో ఉంటున్న తన తల్లి ఇంటికి వెళ్ళింది. ఆ సమయంలో ఆమె భర్త దేరంగుల రాజేష్ (33) సివిల్ కాంట్రాక్టర్, తన భార్యతో తర్వాత వస్తానని చెప్పి, ఇంట్లోనే ఉన్నాడు. కానీ అతను రాలేదు. దీంతో ప్రేమలత ఈ నెల 22న ఉదయం 7:15 గంటలకు తిరిగి తన ఇంటికి వచ్చి చూడగా, తన భర్త ఇంట్లో కనిపించలేదు. తన భర్త మొబైల్ నెంబర్లకు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ అని ఉండడంతో, చుట్టుపక్కల ప్రాంతాలలో, బంధువుల వద్ద వెతికిన తన భర్త ఆచూకీ లభ్యం కాలేదు. కావున తగు చర్యలు తీసుకోవాలని ప్రేమలత పహాడీ షరీఫ్ పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# వరి కొనుగోలుపై రైతులకు అవగాహన కల్పించాలి

## – బికేఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గజేంద్ర గౌడ్





కొందుర్గు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 23): వరి కొనుగోలుపై రైతులకు అవగాహన కల్పించాలని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడిగే గజేంద్ర గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ముట్పూర్‌లోని రైతు వేదికలో బికేఎస్ గ్రామ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గజేంద్ర గౌడ్ మాట్లాడుతూ వరి కోత దశకు చేరుకుందని, ధాన్యం సేకరణ ప్రారంభించక ముందే రైతులకు అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేసి, కోనుగోలుపై పూర్తి అవగాహన కల్పించాలని, అప్పుడే రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే వరకే రైతుల బాధ్యత ఉంటుందని, ఆ తరువాత మిగితా పనులను ప్రభుత్వమే చూసుకోవాలని అన్నారు. తరుగు పేరుతో రైతులను మోసం చేయడం తగదని, రైస్ మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల అధికారులు కుమ్మక్కై రైతులను ఇబ్బంది పెట్టవద్దని, రైతు ప్రభుత్వంగా చెప్పుకుంటున్న, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను ఎందుకు తీర్చడం లేదని ప్రశ్నించారు. వ్యవసాయానికి అత్యంత కీలకంగా మారిన విద్యుత్ పంపిణి వ్యవస్థను సరి చేయాల్సిన అవసరం ఉందని, పంట పోలాల్లో విద్యుత్ తీగలు కిందికి వేలాడుతూ రైతులకు యమపాశాలుగా మారి రైతులను, పశువులను మింగేస్తున్నాయని ఆరోపించారు. విద్యుత్ శాఖలో కింది స్థాయి సిబ్బంది కొరతను తీర్చేందుకు ప్రభుత్వం వెంటనే నియమాకాలను చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల విద్యుత్ శాఖ ఏఈ రవికుమార్ మాట్లాడుతూ రైతుల నుంచి వస్తున్న ఫిర్యాదులన్నింటిని వెంట వెంటనే పరిష్కారం చేస్తున్నామని, సిబ్బంది కొరత వల్ల కొద్దిగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అయినా పక్క గ్రామాల లైన్‌మెన్లతో పరిష్కారం చేయిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ వరి కోత దశకు చేరుకున్నందున రైతులు తేమ శాతంపై సరైన విధానం పాటిస్తే ఎటువంటి నష్టం జరుగదని అన్నారు. ఈ సంవత్సరం పత్తి, మొక్కజోన్నల కొనుగోలు ఆన్‌లైన్ ద్వారా నిర్వహించడం జరుగుతుందని, ఈ విషయాన్ని రైతులు గమనించాలని కోరారు. బికెఎస్ ముట్పూర్ నూతన గ్రామ కమిటి అధ్యక్షులుగా నర్సింహ్మారెడ్డి, కార్యదర్శిగా గోవర్ధన్‌లతో పాటు మరో 16 మందితో కమిటిని ఏర్పాటు చేశారు. సమావేశంలో రంగారెడ్డి జిల్లా సహ కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, కె నర్సింలు గౌడ్, బికేఎస్ కొందుర్గు మండలాధ్యక్షులు నాగదారి చంద్రమౌళి, కార్యదర్శి రాయికంటి రామస్వామి, షాబాద్ మండలాధ్యక్షులు చంద్రమౌళి, కార్యవర్గ సభ్యులు పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైద్యవృత్తి పవిత్రమైనది

## –ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 23): వైద్యవృత్తి ఎంతో పవిత్రమైనదని ప్రభుత్వ చీఫ్ విప్, వైద్య కళాశాల చైర్మెన్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల పట్టణంలోని డా.పట్నం మహేందర్‌రెడ్డి జనరల్ ఆసుపత్రి, వైద్య కళాశాలలో 3రోజుల పాటు జరిగే అధ్యాయ వేడుకలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వైద్యవృత్తి ఎంతో పవిత్రమైందని, మంచి డాక్టర్లుగా మంచి వైద్యం అందించాలని సూచించారు. త్వరలో చేవెళ్ల పట్నం మహేందర్‌రెడ్డి కళాశాలను యూనివర్సిటీగా అందరి సహకారంతో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రస్తుతం జిల్లాలోని అన్ని ఆసుపత్రుల కంటే భిన్నంగా ఎక్కువమంది నిరుపేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని మండలాలకు, జిల్లాలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ ఉచిత వైద్య సేవలు పెంచుతామన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల డీన్ పి.వి సత్యనారాయణ, సూపరిండెంట్ రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ జోయారాణి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్, వైద్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చౌదరి గూడెం మండల పరిధిలో తుది దశకు చేరుకున్న ఇందిరమ్మ ఇళ్లు

### -ముష్టి పల్లి లో స్లాబ్ పూజా కార్యక్రమాలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( అక్టోబర్:23): చౌదరి గూడెం మండల పరిధిలోని ముష్టి పల్లి గ్రామములో గురువారం నాడు ఇందిరమ్మ ఇళు లబ్ధిదారులు జగతి శ్రీను ల స్లాబ్ ప్రారంభ పూజలు స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు చేతుల మీదుగా ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అనూష, ఎస్ సి సెల్ అధ్యక్షుడు రవి కుమార్, మాజీ సర్పంచ్, మాజీ ఎం పి టి సి. రపోల్ బాల్ రాజు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు శేకర్, రమగారి రామకృష్ణ, యాదగిరి, అంజి యాదవ్, రాజు నాయక్,. వెంకటేశ్, రాములు తదితరులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి సునీత గెలుపు తథ్యం: విష్ణువర్ధన్ రెడ్డి



గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 23) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి సునీతకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని నార్సింగి మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కె .విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు మద్దతుగా ఇంటింటికి తిరిగి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.... జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా మాగంటి సునీతకు మద్దతుగా నార్సింగి మున్సిపాలిటీ కి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులము ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించామని వెల్లడించారు. ప్రజల్లో మాగంటి సునీతకు విశేష స్పందన వస్తుందని వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు తథ్యమని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ముక్తార్, గణేష్, గణేష్ రెడ్డి, మహిపాల్, చిరంజీవి, వివేక్, షేక్ ఇమ్రాన్, మహమ్మద్, అజిత్, మహమ్మద్ ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయండి : ఎంపీడీవో కుసుమ మాధురి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 23) ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో కుసుమ మాధురి సూచించారు. గురువారం ఆమె ఆమనగల్లు మండలంలోని పోలేపల్లి, కొత్త కుంట తండాలలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన, బిల్లుల చెల్లింపు ఇబ్బందులపై కమిటీ సభ్యులు, లబ్ధి దారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న వెంకటరెడ్డి ఇంటిని ఆమె కమిటీ సభ్యులతో కలిసి సందర్శించి లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాన్ని తొందరగా పూర్తి చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శాలిని, పంచాయతీ కార్యదర్శులు దేవేందర్, జగన్ నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ ఈశ్వరయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కాపాడాలని తహసీల్దార్‌కు వినతి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 23) మండలంలోని చెన్నంపల్లి గ్రామంలో గల సర్వేనెంబర్ 23 లో ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడాలని గురువారం తహసిల్దార్ మహమ్మద్ ఫయీమ్ కు గ్రామస్తుల విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో గ్రామానికి చెందిన పరుశరాంరెడ్డి మట్టిని తీస్తున్నాడని, తన వ్యవసాయ పొలంలో ఉన్న బండ రాళ్లను తీసుకువచ్చి డంపింగ్ చేస్తున్నారని వారు చెప్పారు. ఈ విషయమై ఆయనను ప్రశ్నిస్తే బండ బూతులు తిడుతూ దూషిస్తున్నాడని వారు పేర్కొన్నారు. విషయాన్ని గ్రామ ప్రత్యేక అధికారి అభిషేక్ కు, తహసిల్దార్ కు వారు ఫిర్యాదు చేసినట్లు వివరించారు. అందుకు స్పందించిన తహసిల్దార్ విచారణ చేయాలని రెవిన్యూ ఇన్స్పెక్టర్ ను ఆదేశించి మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని గ్రామ ప్రజల అవసరాలకు వినియోగించుకోవాలని, సొంత అవసరాలకు వినియోగించుకునే అర్హత లేదని, కబ్జాకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని వివరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు రవి, రామస్వామి, రాఘవేంద్ర, శేఖర్, వెంకటేష్, మహేష్, కృష్ణ, శ్రీను, వెంకట్ స్వామి, శ్రీను, శంకరయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

# డోలారోహణ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 23) కడ్తాల్ మండలం హనుమాస్ పల్లి గ్రామానికి చెందిన భార్గవి, యాదగిరి దంపతుల కుమారుడు గగన్ అయిద్వైత్ డోలహరణ కార్యక్రమం గురువారం ఆమనగల్లు పట్టణంలోని మానస గార్డెన్ లో నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్, ప్రజా సంఘాల రాష్ట్ర నాయకుడు వసుపుల జంగయ్య, నాయకులు జానయ్య పురుషోత్తం, శేఖర్, సీత పెద్దయ్య, నరసింహ, మైసయ్య లు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బిక్షపతి, శివ నందిని, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యలను పరిష్కరించండి...!

## జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి కాంగ్రెస్ నాయకుల వినతి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/శామీర్ పేట, మేజర్ న్యూస్ (అక్టోబర్, 23): శామీర్ పేట, మూడుచింతలపల్లి మండల పరిధిలో కొనసాగుతున్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. గురువారం మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ ఆధ్వర్యంలో ఈ వినతి కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకి రమేష్, మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ తో కలిసి అదనపు కలెక్టర్‌ను కలుసుకుని మండలాల్లో నెలకొన్న రెవెన్యూ సమస్యలు, పౌర హక్కుల సమస్యలపై వివరాలు తెలియజేశారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి, "ప్రజల సమస్యలను సమయానుకూలంగా పరిష్కరించడం మా బాధ్యత. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి భిక్షపతి,



నాయకులు గడ్డం రమేష్, జెర్రి పోతుల నర్సింలు, గుర్రం బస్వా రెడ్డి, కుడుముల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబియస్ సటు సాధించిన మేస్త్రీ కూతురు

## సన్మానించిన ప్రతిభభారతి స్కూల్ టీచర్లు



మర్పల్లి మేజర్‌న్యూస్ (అక్టోబర్23)
ఓ పేద మద్య తరగతి తల్లి తండ్రులు,కష్టపడితమ పిల్లలను చదివించగా వారి ఆశయం మెరకు మెడిసన్ సాధించడం ఎంతో గర్వకారణమని మర్పల్లి ప్రతిభ భారతి పాఠశాల ప్రిన్సిపాల్,రాములుసార్, ఉపాధ్యాయులునాగలింగం, మంజుల, శకుంతల, జ్యోతి,గీత,శారద,భాగ్యశ్రీ,శ్రీనివాస్ అంజంలు ప్రశంశించారు. మర్పల్లి మండల కేంద్రానికి చెందినసక్కుబాయిఅర్జున్‌ల మొదటి సంతానం పాప సౌమ్య,నర్సిరీ నుండి 5వ తరగతి వరకు స్థానిక ప్రతిభ భారతి పాఠశాలలో విద్యనుఅభ్యసించి ఆ తర్వాత రెసిడెన్షియల్‌లో చదువుకుని 2025 26 గాను నీట్‌లో ర్యాంకును సాధించి వికారాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబిబియస్ సీటు సాధించడంతో గర్వకారనమనీ పాఠశాల సిబ్బంది సౌమ్యకు శాలువతో సన్మానం చేశారు. తమ పాఠశాల విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించడం పై వారు ప్రశంశించారు,అనంతరం పాఠశాల డైరక్టర్ కే,మల్లేశ్‌కుమార్,సలహాదారు కె.సుధాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ పిల్లలు తమ తల్లింద్రుల ఆశయసాధనలో ముందుకు పోతు చెడు లక్షనాలను విడనాడి చదువు పై శ్రద్ధ కనబర్చాలనీ అప్పుడే జీవితంలో ముందుకు రాణిస్తారనీ వారు సూచించారు,



నేడు స్మార్ట్‌ఫోన్‌లు విద్యార్థుల పట్ల కొంత హానీ చేస్తుందనే చెప్పాలి అభివృద్ధి చెందిన దేశాలలో అమేరిక,చైనా, ఇంగ్లాడ్,ఫ్రాన్స మొదలగు దేశాలలో విద్యార్థులకు 18 ఏండ్లు వచ్చేవరకు స్మార్ట్‌ఫోన్సకు దూరంగా ఉంచుతరంటా అవసరమున్నంత వరకే ఫోన్స్ ఉపయేగించాలనీ జీవితంలో పైకి రావాలంటే చదువుకు పేదరికం అడ్డు కాదనీకటిక పేదరికంలో ఉన్న అర్జున్,సక్కుబాయిలు తన కూతురు చదువు విషయంలో ఎన్నడు రాజీ పడక తము కష్టాలను ఓర్చి తమ పాప చదువుకు డబ్బులు పెట్టారనీవారి కష్టానికి సౌమ్య ఇచ్చిన ప్రతి ఫలం ఎంతో గొప్పదనీ వారు కొనియాడారు,ప్రతివిద్యార్థి జీవితంలో మందుకు పోవాలనీ వారు కొరారు.సౌమ్య మాట్లాడుతూ తను ఎంబిబియస్ సీటు సాధించడం తమ తల్లి తండ్రుల ప్రోత్సమము ఉపాధ్యాయులసలహా సూచనలనీ ఆమే పేర్కోంది.తను శిక్షణ అనంతరం మారు మూల గ్రామాలపేదలకు వైద్యం అందివ్వడమే తన ప్రధాన ఆశయమనీ సౌమ్య విలేఖర్లతో పేర్కోంది.

# విజిలెన్స్ అవగాహనా వారోత్సవం : మనందరి బాధ్యత

## నిజాయితీ, నైతిక విలువలతోనే
## అవినీతి రహిత సమాజం సాధ్యం : ఉదయ్ కుమార్



శామీర్‌పేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్, 23)
శామీర్‌పేట్‌లోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో విజిలెన్స్ అవగాహనా వారోత్సవాల సందర్భంగా "విజిలెన్స్ – మనందరి బాధ్యత" అనే అంశంపై ఎలోక్యూషన్ పోటీ గురువారం ఘనంగా నిర్వహించబడింది.

ఈ సందర్భంగా హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ విభాగాధిపతి ఉదయ్‌కుమార్ రౌత్ ప్రధాన అతిథిగా హాజరై, విద్యార్థులకు విజిలెన్స్ ప్రాముఖ్యతను వివరించారు. అవినీతి రహిత సమాజ నిర్మాణంలో ప్రతి వ్యక్తి పాత్ర అత్యంత కీలకమని, ప్రజల్లో నైతిక విలువల పట్ల చైతన్యం పెరగాలని ఆయన సూచించారు.

గౌరవ అతిథి సత్యనారాయణ మాట్లాడుతూ, విద్యార్థులు నిజాయితీతో, బాధ్యతతో కూడిన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. సమాజంలో మంచి మార్పు తీసుకురావాలంటే యువతలో విజిలెన్స్ అవగాహన అవసరమని తెలిపారు.

కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ మాట్లాడుతూ...
"విజిలెన్స్ అనేది కేవలం ప్రభుత్వ విధానం కాదు. ప్రతి పౌరుడు తన బాధ్యతగా తీసుకుని అవినీతి రహిత సమాజ నిర్మాణానికి తోడ్పడాలి" అని ఆమె అన్నారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చేతన, అకాడమిక్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ స్రవంతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అనిత, సాంస్కృతిక విభాగ సభ్యురాలు అమ్తుల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చురుకుగా నిర్వహించారు. ఎలోక్యూషన్ పోటీలో విజేతలకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని విజిలెన్స్ విలువలను అవగాహన చేసుకున్నారు.

# పంచాయతీ కార్యదర్శుల డిప్యూటేషన్...



**బషీరాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 23):** బషీరాబాద్ మండలం పరిధిలోని క్యాద్గిరా గ్రామపంచాయతీ కార్యదర్శిగా శ్రీనాథ్ బాధ్యతలు తీసుకున్నారు. క్యాద్గిరా గంగ్వార్ గ్రామంలో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శి బి. శృతి కంసాన్పల్లి డిప్యూటీషియన్‌పై వెళ్లగా తాండూరు మండలం అల్లంపూర్ గ్రామంలో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనాథ్ క్యాద్గిరా గ్రామ పంచాయతీ కార్యదర్శిగా బాధ్యత తీసుకున్నారు.

# సహకార సంఘం ఆధ్వర్యంలో
# వ్యవసాయ వ్యవస్థ, రుణ సౌకర్యాలపై అవగాహన



కార్యక్రమంలో మాట్లాడుతున్న కనకం మొగులయ్య

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 23):** వ్యవసాయ సొసైటీ, మరియు మార్కెట్ వ్యవస్థపై ప్రాథమిక విద్యలోనే విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని డిసిసిబి సభ్యులు, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మండల మార్కెటింగ్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజు పేర్కొన్నారు. సొసైటీ, మార్కెటింగ్, అంశాలపై గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 8వ తరగతి, 9వ తరగతి పదవ తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సొసైటీలు మార్కెట్ వ్యవస్థలపై ప్రాథమిక విద్య లోనే విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉన్నత అధికారులు, ఎంఈఓ అబీబ్ అహ్మద్, అసిస్టెంట్ రిజిస్టార్ కవిత, ఆడిటర్ అజ్మత్, సీఈవో బక్కారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో 163వ సరి రక్త దానం
# చేసిన డాక్టర్ సంపత్ కుమార్...

- దేశంలోనే మొదటి స్థానంలో ఉన్న డాక్టర్ సంపత్
- డాక్టర్‌కు అభినందనల వెల్లువ



**తాండూరు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 23):** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్ సంపత్ కుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఐన డాక్టర్ రక్త దానం చేయడంలో మరో అడుగు ముందుకు వేశారు. ఇందులో భాగంగానే గురు వారం నాడు 163వ సరి రక్త దానం చేసి భారత దేశంలోనే మొదటి స్థానంలో నిలిచారు. తాజాగా గురువారం నాడు తాండూర్ నియోజకవర్గం వర్గంలోని బషీరాబాద్ మండలం క్యాద్ గిర గ్రామానికి చెందిన తుకారాం భార్య రూప కు రక్తం అవసరం కావడం తో, విషయం తెలుసు కున్న డాక్టర్ సంపత్ కుమార్ వెంటనే ప్రభుత్వ అస్పత్రికి వెళ్లి రక్త దానం చేశారు. ఇందుకు గాను రక్త దానం పొందిన వారి కుటుంబ సభ్యులు డాక్టర్ సంపత్ కుమార్‌కు ధన్యవాదములు చెప్పారు. తాండూరులో బాగా సేవ కార్యక్రమలు చేస్తూ బాలాజీ నర్సింగ్ హోమ్ అస్పత్రి నడుపు తున్న డాక్టర్ సంపత్ రక్త దానం చేయడంలో ముందు ఉంటారు. ఇప్పటికే రక్త దానం చేయడంలో భారత దేశంలోనే మొదటి స్థానం లో ఉన్నారు. ఈ సందర్బంగా డాక్టర్ సంపత్ కుమార్‌ను అభినందించారు.

# జోరందుకున్న బి. ఆర్. ఎస్ ప్రచారం...

**మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 23)**: తెలంగాణ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా బిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్‌ని గెలపించాలని షేక్‌పేట డివిజన్ బూత్ నెంబర్ 24, 25, 26, 29, 30లలో కారు గుర్తుకు ఓటు వేయాలని బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కొరారు. కాంగ్రెస్‌పార్టీకి బుద్ధిచెప్పె అవకాశం వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిషాన్, రమేష్‌యాదవ్, సన్ని అజయ్, వెంకట్‌రెడ్డి, సంపత్, మణికొండ మున్సిపల్ యూత్ ప్రసిడెంట్ సంగం శ్రీకాంత్, భానుచందర్, శివ, తిరుపతి, బిందు, ముషిరాబాద్ నుండి రాజేశ్, శ్రీకాంత్ ఆనంద్, మల్లికార్జున్, రవికుమార్, నర్సింహ, ఫయాజ్, అంజి, గుట్టమీది నరేందర్, హరిపు మాలాద్రినాయుడు, యాలల కిరణ్, ఎం.బాబురావు, వసంత్, స్వప్న, బొమ్ము ఉపేందర్‌నాథ్‌రెడ్డి, షేక్ ఆరిఫ్ మహమ్మద్, సుమ ధర్మపురి, దేవి ప్రియా, ప్రభు, జ్యోతి, వెంకటేశ్, రాములు, కృష్ణా, యాదగిరి, అందెలక్ష్మణ్‌రావు, గోరుకంటి విఠల్, గడ్డమీది శ్రీనివాస్, వెంకటేశ్, తిరుపతి, ఆర్. పరమేశ్వర, జె. అశోక్‌కుమార్, వెంకటయ్య, పి. రవిందర్, ఎస్. మూర్తి, ఎస్. యాదగిరి, బొడ్డు శ్రీధర్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.











## మేడ్చల్‌లో ప్రభుత్వ భూమిపై

# అక్రమ కబ్జా యత్నం

- సర్వే నం.145లో మట్టి పోసి జెసిబీతో చదును
- అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్



**మేడ్చల్, మేజర్ న్యూస్ (అక్టోబర్, 23):**
మేడ్చల్ పట్టణంలోని సర్వే నంబర్ 145లో గల ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారు. మట్టి పోసి, జెసిబీ యంత్రాలతో చదును చేస్తున్న దృశ్యాలు వెలుగుచూడడంతో స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని వెంటనే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.స్థానికులు పేర్కొన్న వివరాల ప్రకారం, ఈ భూమి ప్రభుత్వ ఆస్తి అని గతంలో పలు సార్లు నిర్ధారణ అయినప్పటికీ కొంతమంది మళ్లీ మట్టిపోసి ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. దీనిపై గతంలోనూ వాగ్వాదాలు జరిగినట్లు పేర్కొన్నారు.

**"ఇకపై చట్టపరమైన చర్యలు తప్పవు" – ఆర్ఐ కుమార్:**
ఈ అంశంపై స్పందించిన మేడ్చల్ మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కుమార్ మాట్లాడుతూ, "సర్వే నంబర్ 145లోని భూమి ప్రభుత్వ ఆస్తి. ఇందులో సుమారు 500 గజాలను సబ్‌స్టేషన్ నిర్మాణానికి కేటాయించాం. భూవివాదం పరిష్కార దశలో ఉండగానే కొందరు మట్టి పోసి జెసిబీతో చదును చేయడం చట్టవిరుద్ధం. ఇకపై ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు.

**భూమి రక్షణకు సూచిక బోర్డు, కంచె వేయాలంటూ విజ్ఞప్తి:**
ప్రజలు ప్రభుత్వ భూమిని కాపాడేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ భూమి వద్ద ప్రభుత్వ భూమి సూచిక బోర్డు ఏర్పాటు చేసి, చుట్టూరా పెన్సింగ్‌తో కంచె వేయాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమ కబ్జా యత్నాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# విద్యాసంస్థలను కొడంగల్‌లోనే ఏర్పాటు చేయాలి

- ఇతర ప్రాంతాలకు తరలింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి
- జేఏసీ ఆధ్వర్యంలో కొడంగల్‌లో అర్ధనగ్నంగా నిరసన

**కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 23):**
కొడంగల్‌కు మంజూరైన మెడికల్ కళాశాల, ఇంటిగ్రేటేడ్ గురుకులాలను కొడంగల్‌లోనే ఏర్పాటు చేయాలని కొడంగల్ అభివృద్ధి, పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ లక్ష్మినారాయణగుప్త, కో కన్వీనర్ జీ.సురేశ్‌కుమార్, ఎరన్‌పల్లి శ్రీనివాస్, బుస్స చంద్రయ్య, భీమరాజు తదితరులు అన్నారు. విద్యాసంస్థలను ఇతర ప్రాంతాలకు తరలించే నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని గురువారం స్థానిక శ్రీ మహాలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయం ముందు జేఏసీ ఆధ్వర్యంలో అర్ధనగ్నంగా నిరసన తెలిపారు. విద్యాసంస్థలను ఇతర ప్రాంతాలకు తరలిస్తే ఈ ప్రాంతానికి అన్యాయం జరుగుతుందన్నారు. మెడికల్ కళాశాల కోసం అప్పాయిపల్లిలో భూ సేకరణ చేపట్టి ఇతర ప్రాంతాలకు తరలించడం సరైంది కాదన్నారు. కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవంత్‌రెడ్డి సీఎం హోదాలో ఉండటంతో ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని కొడంగల్ అభివృద్ధి చెందుతుందని భావించిన ప్రజలు విద్యాసంస్థల తరలింపుతో నిరాశకు గురవుతున్నారన్నారు. జేఏసీ



అర్ధనగ్నంగా నిరసన తెలుపుతున్న జేఏసీ నాయకులు

ఆధ్వర్యంలో గత 15 రోజులుగా నిరసనలు తెలుపుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సరైంది కాదన్నారు. మెడికల్ కళాశాల, ఇంటిగ్రేటేడ్ గురుకులలతో పాటు మరిన్ని విద్యాసంస్థల ఏర్పాటుతో కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా ఏర్పాటు చేయాలన్నారు.

## నేడు తాండూరుకు మంత్రి శ్రీహరి పాటు పలువురు రాక

- వివిధ కార్య క్రమాలల్లో పాల్గొననున్న మంత్రి, ఎమ్మెల్యే



**తాండూరు, మేజర్ న్యూస్, (అక్టోబర్ 23):** తెలంగాణ రాష్ట్ర క్రీడాలు, యువజన సర్వీసులు, మరియు పశు సమర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ నేడు శుక్రవారం నాడు తాం దూరుకు రానున్నారు. ముందుగా హైదరా బాద్ రోడ్ మార్గంలోని బైపాస్ రోడ్‌లో గల బీసీ ముదిరాజ్ భవనం కు శంకుస్థాప న చేస్తారు. అలాగే పెద్దేముల్ మండలం లోని కోట్‌పల్లీ ప్రాజెక్టులో చేప పిల్లలను విడుదల చేస్తారు.తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలల్లో మంత్రితో పాటు జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు పాల్గొననున్నారు.

## గో రక్ష దళ్ సభ్యుడు ప్రశాంత్ సింగ్‌పై దాడికి పాల్పడిన నిందితున్ని వెంటనే అరెస్ట్ చేయాలి

- బీజేపీ నేతల డిమాండ్
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు వినతి



**వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 23):** గో రక్షా దళ్ సభ్యుడు ప్రశాంత్ సింగ్ పై దాడికి పాల్పడిన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు గురువారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు వినతి పత్రంఅందజేశారు. గో రక్షక్ కమిటీ సభ్యుడు ప్రశాంత్ సింగ్ పై తుపాకీతో కాల్పులు జరపడం పథకం ప్రకారం జరిగిన దారుణమన్నారు. నిందితుడిని పట్టుకోవడంలో పోలీసులు చూపుతున్న నిర్లక్ష్యం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. డీజీపీ కార్యాలయం వద్ద శాంతియుత నిరసన తెలిపిన గో రక్షక్ సభ్యులు, బీజేపీ నాయకులను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యంపై దాడికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివరాజ్, మాజీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, దిశా కమిటీ సభ్యుడు వడ్ల నందు, నాయకులు యాస్కి శిరీష, నరోత్తమ రెడ్డి, పోకల సతీష్, సాయి చరణ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## సాయి ప్రశాంత్‌రెడ్డికి ఘన సన్మానం

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (ఆక్టోబర్ 23)** : జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన సాయి ప్రశాంత్‌రెడ్డి గ్రూప్–2 పరీక్ష రాసి డిప్యూటి తహసీల్దార్‌గా ఎంపికయ్యా డు. ప్రభుత్వం ఆయనకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోస్టింగ్ ఇచ్చారు. గురువారం రంగారెడ్డి జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో వైద్య సిబ్బంది వీడ్కోలు పలికారు. డీఎంహెచ్‌వో



అడ్మినిస్ట్రేషన్ అధికారి మమహ్మద్ శఫియోద్దీన్, సూపరిండెంట్ పి. ఈశ్వర్, వైద్యసిబ్బంది శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# అధికారంలో కాదు సేవలో ఆనందాన్ని వెతుక్కుంటాం

**మేడ్చల్ నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి**

**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(అక్టోబర్, 23):** అధికారంలో కాదు సేవలో ఆనందాన్ని వెతుక్కుంటున్నట్లు మేడ్చల్ నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎదులాబాద్ లో వైఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరమును మహిళా కమిషన్ సెక్రటరీ పద్మజ ముఖ్యఅతిథిగా పాల్గొని వైయస్సార్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, మేడ్చల్ బిజెపి ఇన్ చార్జి ఏనుగు సుదర్శన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు దశాబ్ద కాలంగా తమ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్న అనేక సేవా కార్యక్రమాలే తమకి అంతులేని ఆనందాన్ని అందిస్తుందని, ప్రజల జీవితంలో భాగమవుతూ వారి చిరునవ్వులో చిరస్థాయిగా నిలవాలనేది తమ ట్రస్ట్ అంతిమ లక్ష్యం అని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉచిత వైద్య శిబిరంలో క్యాన్సర్ పై అవగాహన స్క్రీనింగ్ పరీక్షలు చేయడం వలన ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. దాదాపు 800 మందికి పైగా ఎదులాబాద్ ప్రజలు ఈ వైద్య శిబిరంలో కాన్సర్,కంటి,దంత, సాధారణ చెకప్‌లు చేయించుకోవడం, ఇందుకు కొనసాగింపుగా వారికి కావలసిన ఉచిత మందులను పంపిణీ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పృధ్వి, మాజీ ఎంపిటిసి సభ్యులు గట్టగళ్ల రవి, బిజెపి సీనియర్ నాయకులు బట్టే లక్ష్మణ్, మురళి, రాజేష్, నాగరాజు, యుగేందర్ గౌడ్, వైయస్ రెడ్డి ట్రస్ట్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# అన్నోజిగూడలో ఘనంగా సదర్ సమ్మేళనం

**యాదవ సంఘం ఆధ్వర్యంలో అలాయ్ బాలాయ్ ఉత్సవం**



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 23) :** పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ మిరాలం కుంట బతుకమ్మ ఘాట్ వద్ద బుధవారం సాయంత్రం యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ సమాజానికి ప్రతీకగా దున్న రాజులను అందంగా ముస్తాబు చేసి విన్యాసాలు చేయించగా, అక్కడి ప్రజలు భారీగా హర్షధ్వానాలతో స్పందించారు. అనంతరం అలయ్ బాలయ్ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి సాయి, నాయకులు చిన్న నర్సింహా గౌడ్, నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, బిక్కు నాయక్, బద్దం జగన్ మోహన్ రెడ్డి, అబ్బావతి నర్సింహా, సామల సందీప్ రెడ్డి, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, కె.ఎం. రెడ్డి, జితేందర్ నాయక్, సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, భాస్కర్ గౌడ్, బాలగోని శంకర్ గౌడ్, తావు నాయక్, రాధారం యాదగిరి, శ్రీశైలం, సురేష్ నాయక్, బోయిని శ్రీశైలం యాదవ్, బోయిని జంగయ్య యాదవ్, సాగర్ సంజిత్ యాదవ్, పాషం లక్ష్మణ్ యాదవ్, అశోక్ యాదవ్, సురేందర్ యాదవ్, బోయిని భవాని శంకర్ యాదవ్, సత్యనారాయణ యాదవ్, మలేష్ యాదవ్, అర్జున్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, గణేష్ యాదవ్, రాజు యాదవ్, అంజయ్య యాదవ్, రాజకుమార్ యాదవ్, శివ యాదవ్, మహేష్ యాదవ్, చిటిబాబు యాదవ్, రవి యాదవ్, అభిషేక్ యాదవ్, చింటూ యాదవ్, అవినాష్ యాదవ్, బన్నీ యాదవ్, దినేష్ యాదవ్, చేతన్ కృష్ణ యాదవ్, విష్ణుమూర్తి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సదర్ పండుగతో లింగాపూర్‌లో ఉత్సవ వాతావరణం

- **యాదవ సంఘం ఆధ్వర్యంలో దున్నపోతుల ఊరేగింపు**
- **గ్రామమంతా సందడి**

మేడ్చల్, మేజర్ న్యూస్ (అక్టోబర్, 23): ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని లింగాపూర్ గ్రామపంచాయతీలో సదర్ పండుగ గురువారం ఉత్సాహభరితంగా జరిగింది. గ్రామంలోని ప్రధాన కూడలిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో దున్నపోతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రంగురంగుల అలంకరణలతో దున్నపోతులను సాంప్రదాయ వాతావరణంలో ఊరేగింపుగా గ్రామ వీధుల గుండా తీసుకువచ్చారు నిర్వాహకులు.

గ్రామ యాదవ సమాజానికి చెందిన పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సయ్యాటను ఆస్వాదించారు. దున్నపోతులను పూలమాలలు, రంగురంగుల వస్త్రాలతో అలంకరించడం గ్రామ ప్రజల దృష్టిని ఆకర్షించింది.




సంప్రదాయ సంగీతం, డప్పుల నాదం మధ్య ఊరేగింపు కొనసాగగా, గ్రామ వీధులన్నీ ఉత్సవ వాతావరణంతో మార్మోగాయి.

ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సంజీవయ్య మాట్లాడుతూ, "ప్రతి ఏటా దీపావళి పండుగ అనంతరం లింగాపూర్ గ్రామంలో సదర ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం మా సంప్రదాయం. యాదవ సమాజం ఐక్యతకు, పశుపోషకుల ఆత్మగౌరవానికి ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుంది. గ్రామ ప్రజల సహకారంతో ప్రతి సంవత్సరం మరింత వైభవంగా నిర్వహిస్తున్నాం" అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గొల్ల మల్లేష్ యాదవ్, ఎర్ర గొల్ల రవి యాదవ్, ఎర్రగొల్ల నవీన్ యాదవ్, ఎర్ర గొల్ల వీరేష్ యాదవ్, బైరి సంజీవయ్య, కోరిపాటి నర్సింగ్, పల్లి సంజీవ, కోరిపాటి యాదగిరి, నవీన్, నందు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కొడంగల్ ఎస్సై జీవీ.సత్యానారాయణ**

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 23): సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొడంగల్ ఎస్సై జీవీ.సత్యానారాయణ సూచించారు. కష్టపడనిదే ఏది రాదని..సైబర్ నేరగాళ్లు ఆశ చూపి డబ్బులు కొట్టేస్తారన్నారు. ఆన్‌లైన్‌లో పెట్టుబడి మోసాలు, డిజిటల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్‌ను నమ్మరాదన్నారు. రోజురోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కొరియర్ పేరుతో, డిజిటల్ అరెస్టులు, ఓటీపీ మోసాలు, లోన్ యాప్, హనీ ట్రాప్, లాటరీల పేరుతో, డెబిట్ కార్డు మోసాలు, వీడియో కాల్‌తో స్క్రీన్ రికార్డు చేసి బ్లాక్ మెయిలింగ్ తదితర నేరాలకు పాల్పడుతున్నారన్నారు. ఫోన్‌కు వచ్చే ఏపీకే ఫైల్స్, లింకులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేసి మోసపోవద్దు అన్నారు. సైబర్ నేరాల బారిన పడిన వారు 1930, డయల్ 100, సంబంధిత పోలీస్‌స్టేషన్ లేదా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ, సైబర్‌క్రైమ్.జీఓవీ.ఇన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని సూచించారు.



# పట్ట పగలే స్కూటీ దొంగతనం....

**ఆ వెంటనే రోడ్డు ప్రమాదం**





ధారూర్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 23):పట్ట పగలే ఓ వ్యక్తి స్కూటీ దొంగి లించి ఆ వెంటనే రోడ్డు ప్రమాదానికి గురైన సంఘటన ధారూర్ మండలంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో కెరెల్లి గ్రామానికి చెందిన బేగరి రాజు తన యొక్క స్కూటీని రోడ్డు పక్కన నిలిపి తన పొలానికి పని నిమిత్తం వెళ్లినాడు.ఆ స్కూటీని తాండూర్ మండల కేంద్రానికి చెందిన షేక్ ఫిరోజ్ తండ్రి చాంద్ పాషా అనే వ్యక్తి దొంగలించి తీసుకొని అతివేగంగా వెళుతూ, దొంగలించిన బండితో ఎదురుగా వస్తున్న ఆటోను గట్టేపల్లి గేట్ సమీపంలో ఢీ కొట్టడం జరిగింది.ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న మారేపల్లి గ్రామస్తులకు తీవ్ర రక్త గాయాలు అయ్యాయి.వెంటనే ఆంబులెన్స్ లో బాధితులను చికిత్స నిమిత్తం వికారాబాద్ ఆసుపత్రికి తీసుకెళ్లారు.బేగరీ రాజు తన బైక్ ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని ఫిర్యాదు చేయగా ఆ దొంగిలించిన స్కూటీ నే ప్రమాదానికి గురైందని బయటపడింది. ఈ మేరకు ఎస్సై సున్నం రాఘవేందర్ కేసు నమోదు చేసి,విచారణ చేపట్టగా ఫిరోజ్ పై గతంలోనూ పలు దొంగతనం కేసులు ఉన్నట్లుగా తెలిసిందని ఆయన తెలిపారు.

## మేకవనంపల్లి పిఏసిఎస్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం...



**మోమిన్ పెట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 23):** మోమిన్ పెట్ మండల పరిధిలోని మేకవనంపల్లి పిఏసిఎస్‌లో తెలంగాణ మార్క్ఫెడ్ ద్వార మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాన్ని గురువారం డిసిసిబి డైరెక్టర్ / మేకవనంపల్లి పిఏసిఎస్ చైర్మన్ పట్లోళ్ళ అంజిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....
రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించినట్లుగా, ఈ సీజన్‌లో మొక్కజొన్న పంటకు కనీస మద్దతు ధర ( ఎం ఎస్ పి ) క్వింటాల్‌కు రూ. 2400/–లిప్రభుత్వం నిర్ణయించింది. అని తెలిపారు. నాణ్యత ప్రమాణాల ప్రకారం మొక్కజొన్నలను ఎండబెట్టి, శుభ్రపరిచి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు.
రైతులు కనీస మద్దతు ధర పొందేందుకు తమ పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ ఖాతా వివరాలు, ఎం ఏ ఓ / ఏఇ ఓ ధృవీకరణ పత్రం తీసుకురావాలని సంఘ చైర్మన్ మరియు సెక్రటరీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బొబ్బిలి వినయ్ కుమార్, డైరెక్టర్లు టేకులపల్లి రాజు, బోయిని శేకర్, సోం రెడ్డి, లంబాడీ బాన్య, పోచమ్మ, సువర్ణ, సుదర్శన్ రెడ్డి, నందికంటి బగయ్య, ఉమ్మనోల్ల గోపాలరెడ్డి, మల్లయ్యపార్వతమ్మ, సీఈవో మహమ్మద్ జహంగీర్ అసిస్టెంట్ బాలకృష్ణ, కృష్ణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి అధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం




పెద్దేముల్,మేజర్ న్యూస్ (ఆక్లోబర్ 23)ః పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామంలో శ్రీ సత్యసాయి కేంద్రం ట్రష్టు రంగాపూర్ అధ్వర్యంలో గురువారం వృద్దులకు దుప్పట్లు పంపిణి చేయడంతో పాటు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమంలో రామ్ వెంకట్‌రెడ్డి, నారాయణ, ప్రభాకర్,శివ, రఘునందన్‌తో పాటు మంబాపూర్ మాజీ సర్పంచ్ ప్రకాశం , మంబాపూర్ దేవాలయ కమిటి చైర్మన్ రాములతో పాటు గ్రామ పెద్దలు తదితరులు పాల్గోన్నారు.

## జీర్ణోద్ధరణ మహాకుంభాభిషేక ఆహ్వానపత్రికను ఆవిష్కరిస్తున్న శ్రీగిరి ప్రసన్న వెంకన్నస్వామి ఆలయ నిర్వాహకులు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: నేటి నుంచి ప్రసన్న వెంకన్నస్వామి ఆలయంలో జీర్ణోద్ధరణ మహా సంప్రోక్షణ సికింద్రాబాద్ శ్రీనివాసనగర్ శ్రీగిరి పద్మావతి, గోదా సమేత ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో నేటి నుంచి జీర్ణోద్ధరణ పూర్వక మహాసంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఈ.ఓ. రాజేష్ కుమార్, ఆలయ కమిటీ అధ్యక్ష ఉపాధ్యక్షులు బసవరాజు శ్రీనివాస్, తమ్మన వేణుగోపాలరావులు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో జీర్ణోద్ధరణ పూర్వక మహాసంప్రోక్షణ మహాకుంభాభిషేక ఆహ్వానపత్రికను ఆవిష్కరించారు. దేవాలయ పునర్నిర్మాణ పనులు పూర్తయిన తర్వాత శాస్త్రప్రకారం మహా సంప్రోక్షణ అష్టబంధన మహాకుంభాభిషేకం నిర్వహిస్తున్నట్లు వివరించారు. పద్మావతి, గోదా సేత ప్రసన్న వెంకటన్నస్వామి, సీతారామచంద్రస్వామి, సుదర్శన నారసింహస్వామి, ప్రసన్న ఆంజనేయస్వామి, దక్షిణామూర్తి, నవగ్రహ మండపం, వాయు శివలింగ ఆలయాలను పునర్నిర్మాణం చేసినట్లు తెలిపారు.

# సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ ధ్యేయం

**▶▶ గత పాలకుల ఉదాసీనత మూలంగా యేండ్ల కాలంగా అపరిష్కృతంగా సాగునీటి కాలువలు ▶▶ రెండేళ్ళ అధికారంలో రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ, నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పన, నిరుపేదలందరికి రూ.5లక్షలతో ఇందిరమ్మ ఇండ్ల వంటి బృహత్తర పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే**

**▶▶ మాడ్గుల రైతువేదికలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, కెఎల్ఐ ఉప కాలువ భూపరిహారం చెక్కుల పంపిణీలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**







మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 23): సంక్షేమ, అభివృద్ధి కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ ధ్యేయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామిలన్నింటిని సమర్ధవంతంగా అమలుచేస్తున్నట్లు ఆయన వివరించారు. మాడ్గుల మండల కేంద్రంలోని రైతువేదికలో గురువారం తహసీల్దార్ వినయ్‌సాగర్, నాయబ్ తహసీల్దార్ రాజశేఖర్‌రెడ్డి, మైనర్ ఇరిగేషన్ శాఖ ఈఈ శ్రీకాంత్, ఏఈఈ విశ్వనాథ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 63మంది లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కులను టిపిసిసి కార్యదర్శి, మాజీ ఎంపిపి సూధిని రాంరెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, ఆయాశాఖల అధికారులు, వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అదే విధంగా కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం డి-82 ఉపకాలువ నిర్మాణంలో భూములు కోల్పోయిన మండల పరిధిలోని అవురుపల్లి, దొడ్లపహాడ్, నాగిల్ల, అప్పారెడ్డిపల్లి గ్రామాలకు చెందిన 20మంది రైతులకు ప్రభుత్వం మంజూరుచేసిన భూపరిహారం చెక్కులను ఎమ్మెల్యే కసిరెడ్డి, మైనర్ ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీకాంత్‌లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాడ్గుల, ఆమనగల్లు మండలాల పరిధిలో కెఎల్ఐ డి-82 ఉపకాలువకు భూములు కోల్పోయిన రైతులు సుమారు 70మందికి పైగా వున్నప్పటికి వారికి 2కోట్ల 15లక్షల రూపాయల పరిహారం ఇవ్వాల్సి ఉండగా ఇప్పటివరకు 45మందికి మాత్రమే పరిహారం చెక్కులు అందజేయడం జరిగిందని, మిగతా రైతుల వివరాలు ఇరిగేషన్‌శాఖ వద్ద అందుబాటులో లేనందున ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేసి మిగతా రైతులందరికి పరిహారం చెక్కులు అందించాలని సూచించారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ, ఆమనగల్లు, మాడ్గుల మండలాలకు సాగునీరందించే డి-82 ఉపకాలువ పూర్తిలో గత పాలకులు నిర్లక్ష్య వైఖరి అవలంభించారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ళలోనే పెండింగ్ పనులు పూర్తిచేయించి కెఎల్ఐ ఉపకాలువలో సాగునీరు తేవడం జరిగిందన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామిల మేరకు గతంలో ఏ ప్రభుత్వం అమలుచేయని విధంగా ఏకకాలంలో 2లక్షల రూపాయల లోపు రైతు పంట రుణాలన్ని మాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. అదే విధంగా గత పాలకుల చిత్తశుద్ధి లేమి మూలంగా పేపర్ లీకేజీలు, నోటీఫికేషన్ల రద్దుతో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ లేక దశాబ్ధకాలం పాటు లక్షలాదిమంది నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాల కొరకు పడిగాపులుగాయగా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుల జాతర పేరుతో వేలాది ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నట్లు ఎమ్మెల్యే కసిరెడ్డి ఉద్ఘాటించారు. అదేవిధంగా పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో కల్వకుర్తి నియోజకవర్గంలో ఒక్క డబుల్‌బెడ్ రూం ఇంటికి నోచుకోని నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా సుమారు 4500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేసి, ఒక్కో ఇంటికి 5లక్షల రూపాయలను విడతల వారీగా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. ఆర్థికంగా ఉన్న తెలంగాణను గత పాలకులు అప్పుల తెలంగాణగా మార్చడంతో నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుకు కొంత ఆలస్యమవుతున్నప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు, సుద్ధపల్లి మాజీ సర్పంచ్ యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, మాడ్గుల మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్, కాంగ్రెస్ ఎస్సీసెల్ మండల అధ్యక్షులు, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు , కలకొండ మాజీ సర్పంచ్ గౌర్రె రవీందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, , మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గౌర్రె ఓంప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షులు జఠావత్ లాలునాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డి, పల్లేటి యాదయ్య, కాట్రావత్ సురేష్‌నాయక్, నేనావత్ బాలునాయక్, మసున విష్ణునేత, నేనావత్ హరిలాల్‌నాయక్, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, ఏఎంసి డైరెక్టర్లు జెల్ల రమేష్‌గౌడ్, పల్లె జంగయ్యగౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాబా, కొల్కులపల్లి యూత్ కాంగ్రెస్ నాయకులు జనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్, వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆయా పథకాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో గోహత్య నిషేధ చట్టాలు కఠినంగా అమలు చేయాలి

**-గోవుల స్మగ్లింగ్‌పై నిగ్గు తేల్చాలి : విశ్వహిందూ పరిషత్ డిమాండ్ -హవాలా డబ్బు మారణాయుధాల మాఫియాపై పోలీసులు కఠినంగా స్పందించాలి**



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణలో విచ్చలవిడిగా కొనసాగుతున్న గోవుల స్మగ్లింగ్, జంతువుల అక్రమ రవాణాపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగడాకుల బాలస్వామి డిమాండ్ చేశారు. బుధవారం భాగ్యనగర్ శివారు ప్రాంతంలోని ఘట్‌కేసర్ దగ్గర గోరక్షకుడిపై కాల్పులకు తెగబడిన ఇబ్రహీం, అతడి ముఠాపై కఠిన చర్యలు తీసుకోవాలని గురువారం ఆయన ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. గోరక్షకుడిని చంపేందుకు అత్యంత సమీపంలో నుంచి కాల్పులకు దిగిన గోవుల స్మగ్లర్ ఇబ్రహీంను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇబ్రహీం వెనుక ఉన్న ముఠాను, వారి వివరాలను వెంటనే బయటపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జిహాదీ మూకలు అత్యంత క్రూరంగా వ్యవహరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మారణాయుధాలు చేత పట్టుకుని తిరుగుతున్నప్పటికీ పోలీస్ యంత్రాంగం తగు రీతిలో స్పందించడం లేదని ఆరోపించారు. గో హంతకులు ఎంతటి వారైనా బుద్ధి చెప్పాలని ఆయన పోలీసులను డిమాండ్ చేశారు. హిందువుల మనోభావాలను గాయపరుస్తూ గోహత్యలకు పాల్పడుతున్న వ్యక్తులను కఠినంగా శిక్షించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గోహత్య నిషేధ చట్టం కఠినంగా అమలు చేయాలని బాలస్వామి డిమాండ్ చేశారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు స్వస్తిపలికి.. ఇబ్రహీం, అతని వెనకాల ఉన్న గ్యాంగ్‌ను పట్టుకోవాలన్నారు. నగరంలో, రాష్ట్రంలో వారి వెనకాల ఉన్న శక్తులను గుర్తించి చట్టపరమైన శిక్ష చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు స్నేహితులు దుర్మరణం

**-స్కూటీని ఢీకొన్న గుర్తుతెలియని వాహనం**





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 23): గుర్తుతెలియని వాహనం స్కూటిని ఢీకొట్టడంతో ఇద్దరు స్నేహితులు అక్కడికక్కడే దుర్మారణం చెందారు. ఈసంఘటన గురువారం తెల్లవారు జామున హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి మల్కాపూర్ స్టేజీ వద్ద చోటుచేసుకుంది. ఎస్సై శిరీష తెలిపిన వివరాల ప్రకారం.... వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం పగిడాల గ్రామానికి చెందిన వడ్ల రవి(27), సల్మాన్(26) ఇద్దరు చిన్నప్పటి నుంచి స్నేహితులు. నగరంలోని మణికొండ శివపూరి కాలనీలో అదే గ్రామానికి చెందిన స్నేహితులతో కలిసి ఇద్దరు అదే ఇంట్లో ఉంటున్నారు. సల్మాన్ 10వ తరగతి చదివి మధ్యలోనే చదువు ఆపి నగరంలో డ్రైవింగ్ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. రవి పెద్దమ్మ ఆరోగ్యం బాగలేకపోవడంతో పరిగి ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న విషయం తెలియడంతో ఆమె పరామర్శించేందుకు స్నేహితులు ఇద్దరు బుధవారం స్కూటీపై వెళ్లారు. రాత్రి వరకు అక్కడే ఉండడంతో ఉదయం వెళ్లాండి అంటూ బంధువులు చెప్పారు. అర్ధరాత్రి సమయంలో బంధువులకు చెప్పకుండా నగరానికి బయలుదేరారు. చేవెళ్ల మండలం మల్కాపూర్ స్టేజీ సమీపంలోకి రాగానే గుర్తుతెలియని వాహనం స్కూటీని ఢీకొట్టడంతో ఇద్దరు రోడ్డుపై పడి తీవ్ర రక్తగాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. అదే సమయంలో నగరానికి వెళ్తున్న పూల రైతులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీఐ భూపాల్ శ్రీధర్, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని రోడ్డు ప్రమాదానికి సంబంధించిన వివరాలను పరిశీలించి మృతదేహాలను చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## తమ్మలోని గూడ గేటు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

**ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు చిన్నారులు మృతి**



యాచారం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 23 ): యాచారం మండల పరిధిలోని తమ్మలోని గూడ గేటు, నాగార్జునసాగర్ రహదారిపై గురువారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగి,తండ్రి ముందే ఇద్దరు చిన్నారులు అక్కడికక్కడే మృతి చెందిన హృదయ విదారకమైన సంఘటన నెలకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముద్విన్ గ్రామం,కడ్తాల్ మండలం, రంగారెడ్డి జిల్లా నివాసి అయిన తల్లాటి స్వామి (38) తన యూనికాన్ మోటార్ సైకిల్ (టీఎస్ 06 ఈ ఏ 0183) పై యాచారం బస్ స్టాప్ వద్ద ఉన్న తన కుమారులు అభిరామ్ (08),సాత్విక్ రామ్ (05),హార్దిక్ రామ్ (08)లను ఎక్కించుకొని మాల్ వైపు వెళ్తుండగా, మార్గం మధ్యలో తమ్మలోనిగూడ గేట్ దగ్గర అదే సమయంలో మాల్ వైపు నిర్లక్ష్యపు డ్రైవింగ్ తో వేగంగా వెళ్తున్న ట్రాక్టర్ ( టీ ఎస్ 07 యు కే 0794) స్వామి నడుపుతున్న మోటార్ సైకిల్ వెనుక వైపు ఢీ ఇవ్వడంతో మోటార్ సైకిల్ కింద పడి అభిరామ్ (8),హార్దిక్ రామ్ (8)కు తలకు బలమైన గాయాలయి, శరీర ఇతర భాగాలు రక్తంతో నిండిపోయి అక్కడికక్కడే మృతి చెందారు. స్వామి (38), సాత్విక్ రామ్ (05)లు తీవ్ర గాయాలపాలయ్యారు. స్థానికుల సహాయంతో వెంటనే వారిని దగ్గరలో ఉన్న ఆస్పత్రికి తరలించారు. మరణించిన చిన్నారుల మృతదేహాలను ఇబ్రహీంపట్నం గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకెళ్లి శవ పంచనామా చేస్తున్నట్లు, స్వామి సహోదరుడు హరిబాబు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం ఈవీఎంలకు ఫస్ట్ లెవెల్ చెకింగ్

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో వినియోగించబోయే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ల (%జుఎవీం%) కు గురువారం చాదర ఘాట్ విక్టోరియా ప్లే గ్రౌండ్ లో ఫస్ట్ లెవెల్ చెకింగ్ చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఆధ్వర్యంలో అదనపు కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ లు పర్యవేక్షించారు.